# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 27 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 269 / పేజీలు : 8 / వెల : రూ.5/-




ఐటీ సిటీలో యూత్‌కి పోలీసుల జలక్.!



## డీజీపీ కుమార్తె వివాహ వేడుకలో చంద్రబాబు

హైదరాబాద్‌లో శనివారం జరిగిన డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె వివాహ వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వధూవరులు గాయత్రీ సోనాక్షి, రుత్విక్‌సాయిలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రులు వంగలపూడి అనిత, పార్థసారథి, సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

2

## ఈసారి కచ్చితంగా రాజకీయ పాలనే

తెదేపా ఓ విశ్వవిద్యాలయం

కార్యకర్తలే పార్టీ ఆస్తి

అండగా ఉంటామని చంద్రబాబు పునరుద్ఘాటన


సభ్యత్వ నమోదు ప్రారంభం

### మూడు పార్టీల నేతలతో సమన్వయ సమావేశాలు

# నిర్వహించండి

గత ఎన్నికల్లో ఈ ఫార్ములాతోనే 93 శాతం సీట్లు సాధించాం

- రాష్ట్రం కోసం పడుతున్న కష్టాన్ని, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయానికి కృషి చేయండి
- ఉమ్మడి తూర్పు-పశ్చిమ, కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



**ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెదేపా, జనసేన, భాజపా నేతలతో మండల స్థాయిలో కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.**

**అమరావతి:** ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెదేపా, జనసేన, భాజపా నేతలతో మండల స్థాయిలో కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నాలుగు జిల్లాల్లోని నేతలందరి అభిప్రాయాలు తీసుకొనే పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లను అభ్యర్థులుగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. వీరి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి, సమన్వయంతో పనిచేయడం వల్లే 93 శాతం సీట్లు సాధించినట్టు గుర్తుచేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఓటర్ల నమోదు, ప్రచారం, అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఓటర్ల నమోదుకు నవంబరు ఆరో తేదీతో గడువు పూర్తి కానుండడంతో త్వరితగతిన నమోదు ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నాం. ఈ అంశాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రభుత్వంలో ఉండి అభివృద్ధి పనులు చేయడం ఎంత ముఖ్యమో....వాటిని ప్రజలకు చేరవేయడమూ అంతే ముఖ్యం. ఈ నాలుగు నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు, తీసుకున్న పాలసీలు, నిర్ణయాల్ని క్షేత్రస్థాయిలో వివరించండి. ప్రజల్లో వీటి గురించి చర్చ జరగాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

**'జాబ్ ఫస్ట్' విధానంతో ముందుకు వెళుతున్నాం...** ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలని చంద్రబాబు కోరారు. నిరుద్యోగుల్ని దృష్టిలో పెట్టుకుని 'జాబ్ ఫస్ట్' విధానంతో ఉద్యోగ కల్పనకు ప్రయత్నిస్తున్నట్టు వివరించారు. "అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఇప్పటికే కేంద్ర కేబినెట్ అమరావతి రైల్వేలైనుకు ఆమోదం తెలిపింది. రూ.4,300 కోట్లతో గ్రామాల్లో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభివృద్ధి పనుల్ని ప్రారంభించారు. విజయవాడను వరదలు ముంచెత్తినప్పుడు తక్షణ పునరావాస, సహాయకచర్యలు చేపట్టాం. ఎన్నడూ లేని విధంగా ఒక్కో ఇంటికీ రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాం. కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయాలి" అని చంద్రబాబు నిర్దేశించారు.

పూర్తి వివరాలు 2వ పేజీలో



## సన్న వడ్లకు రూ.500 బోనస్..

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.**

రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం



తెలిపింది. కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. ప్రస్తుతం ఉన్న హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అలాగే, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక రెరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమీషన్‌ను ఆదేశించింది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్‌గ్రౌండ్స్ భూమి బదలాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

## తల్లినే కోర్టుకీడ్చిన... ఘనుడు జగనన్న

ఆస్తుల గొడవలు ప్రతి ఇంట్లో ఉండే కథే అని జగన్ ఎంత సునాయాసంగా మాట్లాడుతున్నారు? జగన్‌కు సెంటిమెంట్, ఎమోషన్ లేవా?

తండ్రి పేరు సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్పించారు


- తల్లిదండ్రులను స్వార్థానికి వాడుకునే దుర్మార్గ మనస్తత్వం ఆయనది
- ఇది చూడ్డానికే ఇంకా బతికున్నానా అని విజయమ్మ రోదిస్తోంది
- జగన్ మోచేతి నీళ్లు తాగే సుబ్బారెడ్డి.. నన్ను ఎందుకు అరెస్టు చేయలేదని
- ఎలా అడుగుతారు? : విలేకర్ల సమావేశంలో మండిపడ్డ షర్మిల
- విలేకర్ల సమావేశంలో కన్నీరుపెట్టుకున్న ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

**అమరావతి:** 'జగన్ తనకు లాభం జరుగుతుందంటే తల్లిని కోర్టుకైనా ఈడ్చుతారు. నాన్న పేరును ఎఫ్ఐఆర్‌లో చేరుస్తారు. కుమారుడే తల్లిని కోర్టుకీడ్చడం దుర్మార్గం కాదా? అయినా ఆ తల్లి ఇలాంటి కుమారుడిని ఎందుకు కన్నానా? చిన్నప్పుడే చంపేస్తే బాగుండును కదా? అనే మాటలు మాట్లాడటం లేదు. ఇది చూడ్డానికేనా ఇంకా బతికి ఉన్నానని బాధపడుతోంది' అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కన్నీరు పెట్టుకున్నారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 'రాజశేఖరరెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చకపోతే.. ఛార్జిషీట్‌లో ఆయన పేరు లేకపోతే కేసుల నుంచి జగన్‌మోహన్‌రెడ్డి

..2వ పేజీలో

'జగన్ తనకు లాభం జరుగుతుందంటే తల్లిని కోర్టుకైనా ఈడ్చుతారు. నాన్న పేరును ఎఫ్ఐఆర్‌లో చేరుస్తారు. కుమారుడే తల్లిని కోర్టుకీడ్చడం దుర్మార్గం కాదా? అయినా ఆ తల్లి ఇలాంటి కుమారుడిని ఎందుకు కన్నానా? చిన్నప్పుడే చంపేస్తే బాగుండును కదా? అనే మాటలు మాట్లాడటం లేదు.





## హంద్రీ నీవా కాలువల్లో జలసవ్వళ్లు

- ప్రవాహ సామర్థ్యం పెంపునకు దండిగా నిధులు
- ప్రధాన, బ్రాంచి కెనాళ్ల వెడల్పు, కాంక్రీట్ లైనింగ్
- ఎత్తిపోసిన ప్రతి నీటిచుక్కా, ఆయకట్టుకు చేరేలా..
- రూ.2,561 కోట్ల పనులకు నవంబరులో టెండర్లు

2లో

రాయలసీమ జిల్లాల్లో 30 లక్షల జనాభాకు తాగునీరు, 6.02 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ నీవా సుజల స్రవంతి పథకంలో లోపాలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించింది. రూ. 2,561 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించబోతోంది.

**అమరావతి:** రాయలసీమ జిల్లాల్లో 30 లక్షల జనాభాకు తాగునీరు, 6. 02 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ నీవా సుజల స్రవంతి పథకంలో లోపాలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించింది. రూ.2,561 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించబోతోంది.

సూర్య

ఆదివారం 27 అక్టోబర్, 2024

# తల్లినే కోర్టుకీడ్చిన ఘనుడు జగనన్న

**(మొదటిపేజి తరువాయి)** బయటపడటం అసాధ్యమని పొన్నవోలు సుధాకరరెడ్డి మూడు కోర్టుల చుట్టూ తిరిగి రాజశేఖరరెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్పించారు. అందుకే జగన్ సీఎం అయిన వెంటనే సుధాకరరెడ్డికి ఏఏజీ పదవి ఇచ్చారు. తనకు లాభం జరుగుతుందంటే జగన్ ఏమైనా చేస్తారు. తనకు మేలు జరుగుతుందంటే చెల్లిని వాడుకుంటారు.. అవసరం లేదనుకుంటే తొక్కేస్తారు' అని గద్గద స్వరంతో చెప్పారు. 'వైఎస్సార్ ఉన్నప్పుడు భారతి సిమెంట్, సాక్షిలో నలుగురు చిన్న బిడ్డ (మనవ)లకు సమాన వాటా ఉండాలన్నారు. ఇది ప్రమాణంగా చెప్తున్నా. నాన్న బతికుండగా ఒక రోజు..పాప (షర్మిల)కు ఇంకా ఆస్తులేం బదలాయించలేదేం అని జగన్‌ను ఉద్దేశించి అడిగారు. డోంట్ వర్రీ డాడీ, ఈ లోకంలో నీ తరువాత పాప మేలు కోరేది నేనే అని జగన్ ఆయనతో చెప్పారు. ఇది నిజమని నా బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తున్నా. కాదని జగన్, వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేసి చెప్పాలి. సాక్షి, భారతి సిమెంట్‌కు వాళ్ల పేర్లు పెట్టుకున్నారని ఆస్తులు వాళ్లవేనని సుబ్బారెడ్డి అంటున్నారు. అందులో నాకు హక్కు లేదట! జగన్ సొంతంగా సంపాదించారట! ఆరోజు వాళ్లు పేర్లు పెట్టుకుంటే పేర్లతో ఏముంది! అన్న ముచ్చటపడ్డారనుకున్నా. వాళ్ల పేర్లతో ఆస్తులు ఉంటే నిజంగా వాళ్లవే అవుతాయా? ఏ అన్న అయినా చెల్లికి గిఫ్ట్ అంటే ఏ బంగారమో, చీరో ఇస్తారు. అంతేకానీ ఆస్తుల్లో 40 శాతం వాటా ఇస్తారా? నా హక్కు కాబట్టే ఇస్తామన్నారు. ఇవ్వాల్సిన బాధ్యత ఉంది కనుకే ఎంఓయూ రాశారు. రాయమని నేను అడగలేదు. సరస్వతి సిమెంట్ ఈడీ ఎటాచ్‌లో లేనందునే ట్రాన్స్‌ఫర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ఎందుకు నిలబెట్టుకోలేదు?' అని జగన్‌ను షర్మిల ప్రశ్నించారు.


**ప్రతి ఇంట్లో ఉండే కహానీయా?..** ఆస్తుల గొడవలు ప్రతి ఇంట్లో ఉండే కథే (ఘర్ ఘర్ కీ కహానీ) అని జగన్ ఎంత సునాయాసంగా మాట్లాడుతున్నారు? మీకు సెంటిమెంట్, ఎమోషన్ లేదా? ఇలాంటి మాటలు ఎవరో అంటే పట్టించుకునేదాన్ని కాదు. నా సొంత చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డే అనేసరికి నా కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. నా బిడ్డలు నీ ముందు పెరగలేదా? దేవుడు అంతా గమనిస్తున్నాడు' అని షర్మిల అన్నారు.

**నీ లబ్ధి కోసం తల్లిని వాడుకుంటావా?..** 'ఎంతో మంది వైఎస్సార్ అభిమానులు అనుకుంటేనే 2019 ఎన్నికల్లో 151 స్థానాలు గెలిచి వైకాపా ప్రభుత్వం ఏర్పడింది. ఎంతో కష్టపడితే, త్యాగాలు చేస్తేనే విజయం వరించింది. నేను, అమ్మ శక్తికి మించి పని చేశాం. అమ్మ మోకాళ్ల నొప్పి భరించి ఏడ్చుకుంటూ పార్టీ కోసం కష్టపడింది. నేను కూడా 3,200 కిలోమీటర్లు పాదయాత్ర చేశా. ఆ రోజుల్లో జగన్ సూర్యుడి వరకు వెళ్లమని చెప్పినా వెళ్లేదాన్ని. ప్రాణాలకు సైతం లెక్క చేయలేదు. నాకు జగనన్న అంటే ప్రాణం. నేను మీకు ఏం అన్యాయం చేశాను? ఒక్క కారణం చెప్పండి. అవసరానికి మించి తిరిగా. సమైక్యాంధ్ర ఉద్యమం చేయమంటే చేశా. బైబై బాబూ అంటూ చేసిన ప్రచారం దేశంలోనే పెద్దది. మీకు ఇన్ని చేస్తే.. మీరు నాకు, నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు. ఇది అమ్మకు తెలుసు. మీ అందరికీ (వైకాపా శ్రేణులకు) తెలుసు. జగన్ రాసిన ఎంఓయూ ఐదేళ్లుగా నా దగ్గర ఉన్నా.. నాన్న పేరు చెడగొట్టడం ఇష్టం లేకే బయటపెట్టలేదు. వేరే స్వార్థం ఉంటే నేను ఏదో ఒక మీడియాకు ఇచ్చేదాన్ని కదా? ప్రస్తుతం అందరి చేతుల్లోనూ ఎంఓయూ ఉంది. దీనికి కారణం నువ్వు కాదా జగనన్నా? బెయిల్ రద్దు చేసేందుకు ఈ కుట్ర పన్నానని అంటున్నారు. అందుకే తల్లిని కోర్టుకీడ్చారట. నీ లబ్ధి కోసం తల్లిని వాడుకుంటావా? సీబీఐ ఛార్జిషీట్‌లో రాజశేఖరరెడ్డి పేరు చేర్చకపోతే బెయిల్ రాదని నువ్వు చెప్పిన మాట నిజం కాదా?' అని నిలదీశారు. వైకాపా కార్యకర్తలు ఇవన్నీ ఆలోచించాలని షర్మిల కోరారు.

**నా బిడ్డలపై ప్రమాణం చేస్తున్నా.. జగన్, సుబ్బారెడ్డి సిద్ధమేనా?...** 'మాజీ సీఎం జగన్ భార్య భారతీరెడ్డి పేరుతో ఆస్తులు, షేర్లు ఉన్నా ఆమె ఎందుకు జైలుకి వెళ్లలేదు? ఆస్తులన్నీ జగన్‌మోహన్‌రెడ్డివి కాబట్టే ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి అంటున్నారు. ఆస్తులు ఉన్నంత మాత్రాన జైలుకెళ్లాలన్న రూలేమీ లేదు. ఆస్తులు ఉన్నపుడు వాటి నిర్వహణ ఎవరు చేశారో వాళ్లపై కేసులు ఉంటే ఉండొచ్చు. జగన్ మోచేతి నీళ్లు తాగే, పదవులు అనుభవించే సుబ్బారెడ్డి ఇలా కాకపోతే ఎలా మాట్లాడతారు? జగన్ చేతిలో ఉన్న సాయిరెడ్డి కూడా రేపు ఇలాగే మాట్లాడతారు. జగన్ పక్షాన వీరు ఉన్నారని తెలిసి కూడా శుక్రవారం రాసిన బహిరంగ లేఖలో వారి పేర్లు ప్రస్తావించాను. ఎందుకంటే వాళ్ల దగ్గర ఇంకా నిజాయతీ ఏమైనా ఉందేమో చూద్దామనుకున్నాను. వాళ్లిద్దరికీ రాజశేఖరరెడ్డి తెలుసు. ఆయన మనోభావాలూ తెలుసు. నేను చెబుతున్నది నిజమని నా బిడ్డల మీద ప్రమాణం చేస్తున్నా. సుబ్బారెడ్డి వారి బిడ్డలు, మనవలపై ప్రమాణం చేయాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

## మూడు పార్టీల నేతలతో సమన్వయ సమావేశాలు నిర్వహించండి

(మొదటిపేజి తరువాయి)



**మనం చేస్తున్న పని ఇప్పటికి కాదు...** "మనం ఇప్పుడు చేస్తున్న పని...2029 ఎన్నికల్లోనూ ఉపయోగపడాలి. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలి. నామినేటెడ్ పదవుల భర్తీకీ చర్చిస్తున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు కష్టపడాలి. విజన్-2047 డాక్యుమెంట్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..

**కారు-లారీ ఢీ.. ఆరుగురు ఇస్కాన్ ప్రతినిధులు మృతి!**

అనంతపురం ఇస్కాన్ టెంపుల్ కి చెందిన ప్రతినిధులు తాడిపత్రిలోని ఓ ప్రైవేటు స్కూల్లో కార్యక్రమానికి వెళ్లి వెస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.



అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగనమల మండలం నాయన పల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొని ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతపురం వైపు నుంచి తాడిపత్రి వెళు_న్న లారీ.. తాడిపత్రి వైపు నుంచి అనంతపురం వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. దీంతో స్పాట్‌లోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అనంతపురం తాడిపత్రి రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా.. వన్ వే లో వెళ్తున్న కారు %-% లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అనంతపురం ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన ప్రతినిధులు ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారు వేగంగా వచ్చి లారీని ఢీకొనడంతో.. లారీ కిందకు కారు ఇరుక్కుపోయింది. వెంటనే స్థానికులు కారులో ఉన్న మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతపురం ఇస్కాన్ టెంపుల్ కి చెందిన ప్రతినిధులు తాడిపత్రిలోని ఓ ప్రైవేటు స్కూల్లో శ్రీరామ.. శ్రీకృష్ణ సంకీర్తన, భజన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీ కింద ఇరుక్కుపోయిన కారును బయటికి తీసి.. మృతదేహాలను అంబులెన్సులో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఐటీ సిటీలో యూత్‌కి పోలీసుల జలక్.!

**సాఫ్ట్‌వేర్ జోన్‌లో మారిన ట్రాఫిక్ రూల్స్!**

**హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు వాడితే ఇకపై సీరియస్ యాక్షన్.**


హైదరాబాద్ మహానగరం సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తీసుకోవాల్సిన చర్యలు, వ్యూహాలపై పోలీస్ ఉన్నతాధికారులు సమీక్షించారు.



సైబరాబాద్ పోలీసులు ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి చేపట్టిన ముఖ్యమైన పథకాలలో, ముఖ్య కూడళ్లలో కొత్త సిసిటివి కేమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. త్వరలో మెగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఆపరేషన్ల నిర్వహించాలని హైదరాబాద్ పోలీసులు ప్లాన్ చేశారు. ఇకపై డ్రైవింగ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ తెలిపారు. అక్రమ పార్కింగ్ స్థలాలను గుర్తించి, నో-పార్కింగ్ బోర్డులు పెట్టడంతోపాటు, ఈ ప్రాంతాలలో చలాన్ లు వేసి తగు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎక్కువ రద్దీ ఉన్న సమయాలను, ప్రాంతాలను గుర్తించి సీరియస్ యాక్షన్‌కు రెడీ అవుతున్నారు పోలీసులు. మరోవైపు రహదారులు విస్తరణ,మరమ్మతు పనులు యథావిధిగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు వాడటం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మరీ ముఖ్యంగా అధిక వేగం, హెల్మెట్ వినియోగం, మైనర్ డ్రైవింగ్ నిరోధానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు ట్రాఫిక్ జాయింట్ సీపీ తెలిపారు. పద పదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు వంటి శిక్షలను అమలు చేయనున్నారు. మరోవైపు బైక్ రేసర్లపై స్పెషల్ నజర్ వేసినట్లు పోలీసులు తెలిపారు. వీకెండ్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ శివార్లలో బైకుల మోత మోగాల్సిందే..! ప్రతిసారి పోలీసులు హెచ్చరిస్తున్న కొందరు పోకిరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. బెట్టింగ్లు వేసుకుని మరి బైక్ రేసింగ్ లకు పాల్పడుతున్నారు పలువురు యువకులు. తాజాగారాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో 40 మంది బైక్ రేసర్లపై ఐదు కేసులు నమోదు చేసి, వారి 40 బైకులను స్వాధీనం చేసుకున్నారు. వీరు టి-హబ్, నాలెడ్జ్ సిటీ, రాయదుర్గం, సేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలో గల ప్రాంతంలో పెద్దగా అరుస్తూ బైక్ రేసింగ్ చేసి భయానక వాతావరణం సృష్టిస్తూ ప్రజలకు అంతరాయం కలిగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న అన్ని వాహనాలను ట్రాన్స్‌పోర్ట్ ఆథారిటీకి అప్పగించి, మోటార్ వెహికల్ యాక్ట్ క్రింద చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# హంద్రీ నీవా కాలువల్లో జలసవ్వళ్లు

**(మొదటిపేజి తరువాయి)** ఇందులో గతంలోనే టెండర్లు పిలిచిన రూ.695 కోట్ల పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా మరో రూ.1,865 కోట్ల పనులకు టెండర్లు పిలవనుంది. కృష్ణా నది వరద జలాలను శ్రీశైలం ఎగువన మల్యాల ఎత్తిపోతల నుంచి మళ్లించి సీమ జిల్లాలకు తరలించే లక్ష్యంతో మూడు దశాబ్దాల క్రితం చేపట్టిన హంద్రీ నీవా పథకం లక్ష్యం నేటికీ చేరలేదు. దీనిపై ఇప్పటికే రూ.11 వేల కోట్లు వెచ్చించారు. 400 కి.మీ.కు పైగా ఉన్న ప్రధాన కాలువతో పాటు అనేక బ్రాంచి కెనాళ్లలో లోపాల కారణంగా చివరి ఆయకట్టుకు, చెరువులకు నీటిని తరలించడం అసాధ్యంగా మారింది. మల్యాల వద్ద ఏటా సుమారు 40 టీఎంసీల జలాలను ఎత్తిపోస్తున్నా, ఆ నీరంతా ఎటుపోతోందో తెలియని పరిస్థితి. కాలువల అడుగున భూమిలోకి, గట్లలోకి ఇంకిపోవడం, గట్లు తెగి దారి మళ్లడం వల్ల చెరువుల్లోకి చేరడం లేదు. ఈ సమస్యలకు పరిష్కారంగా, జలవనరుల శాఖ అధికారులు పాత ప్రణాళికలను పక్కనపెట్టి, కొత్త ప్రణాళికలను రూపొందించగా, ఇటీవల వాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో లోతుగా చర్చించారు. కాలువల ప్రవాహ సామర్థ్యం పెంపు, లైనింగ్ చేయాలని నిర్ణయించారు. హంద్రీ నీవా పథకం తొలి దశలో 216.3 కి.మీ వరకు ప్రధాన కాలువను వెడల్పు చేయడంతో పాటు ప్రవాహ సామర్థ్యాన్ని 6,500 క్యూసెక్కులకు పెంచేలా గతంలో



టెండర్లు పిలిచారు. జగన్ ప్రభుత్వం రూ.6,182 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినా, ఐదేళ్లలో అడుగు ముందుకు పడలేదు. జగన్ హయాంలో పిలిచిన రెండు ప్యాకేజీల టెండర్లను రద్దు చేయకుండానే, గుత్తేదారులకు అప్పగించిన పని పరిమితులను మార్చారు. తొలి దశలో కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులు ఉండేలా తవ్వుతారు. దానికి కాంక్రీట్ లైనింగ్ చేస్తారు. వైకాపా ప్రభుత్వం చేపట్టిన రెండు ప్యాకేజీల్లోని పనులను కోత పెట్టి, రూ.695 కోట్లకు పరిమితం చేశారు. ఈ పనులు పూర్తయితే జీడిపల్లి జలాశయం వరకు 2,520 క్యూసెక్కుల ప్రవాహంతో నీటిని తరలించవచ్చని భావిస్తున్నారు. గతంలో 600-800 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉండేది.

**ఇరు పక్కల గట్లకు లైనింగ్..** హంద్రీ నీవా ప్రధాన కాలువను జీడిపల్లి జలాశయం తర్వాత 216.3వ కి.మీ నుంచి 400.5వ కి.మీ. వరకు వెడల్పు చేయకుండా, కేవలం కాంక్రీటు లైనింగ్ చేస్తారు. ఇందుకు రూ.796 కోట్లు ఖర్చవుతుందని అంచనా. త్వరలోనే పాలనామోదం పొంది, నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు పిలవనున్నారు. 2025 జులై నాటికి లైనింగ్ పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ప్రధాన కాలువ నుంచి పుంగనూరు బ్రాంచి చీలుతుంది. ఎగువన ప్రధాన కాలువను విస్తరించి, లైనింగ్ కూడా పూర్తిచేస్తే, పుంగనూరు బ్రాంచి హెడ్ వద్ద 838 క్యూసెక్కుల ప్రవాహం ఉంటుందని అంచనా. ఈ బ్రాంచిలో 0 కి.మీ నుంచి 75.05వ కి.మీ వరకు లైనింగ్ చేయడానికి రూ.256 కోట్లు వెచ్చిస్తారు. దీనికి రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలవనున్నారు. పుంగనూరు బ్రాంచి 75వ కి.మీ. నుంచి 189.8 కి.మీ వరకు లైనింగ్ చేయనున్నారు. తర్వాత 207 కి.మీ వరకు వెడల్పు, లైనింగ్ చేస్తారు. దీనివల్ల ఈ కాలువ చివరి వరకు 282 క్యూసెక్కుల నీటిని తీసుకెళ్లవచ్చు. దీని అంచనా వ్యయం రూ.633 కోట్లు.కుప్పం బ్రాంచి 0 కి.మీ. నుంచి 123.641వ కి.మీ. వరకు తవ్వారు. దీనికి పూర్తిస్థాయిలో ప్రవాహానికి వీలుగా లైనింగ్ చేయనున్నారు.

# ఈసారి కచ్చితంగా రాజకీయ పాలనే

### తెదేపా ఓ విశ్వవిద్యాలయం ...కార్యకర్తలే పార్టీ ఆస్తి

### అండగా ఉంటామని చంద్రబాబు పునరుద్ఘాటన

### సభ్యత్వ నమోదు ప్రారంభం

**అమరావతి:** 'నేను 1995 సీబీఎన్‌ను తప్ప.. 2014 చంద్రబాబును కాదు. 1995లో పార్టీని, ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించాం. నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యం ఇవ్వడమే కాకుండా విలువలతో కూడిన రాజకీయాలు చేశాం. ప్రభుత్వ అధికారులకు



స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చాం. అలా చేయకపోతే చర్యలు తీసుకున్నాం. ఈసారి కచ్చితంగా రాజకీయ పాలన చేస్తాం.. ఎవరైనా రాజకీయం ముసుగులో తప్పులు చేయాలనుకుంటే వదిలిపెట్టే ప్రశ్నే లేదు. అలానే కక్ష తీర్చుకుంటాను. సొంత కక్షల్ని పార్టీ ఖాతాలో వేస్తాను అంటే కుదరదు' అని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. కార్యకర్తలే తెదేపా ఆస్తి అని పునరుద్ఘాటించారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవారికి సముచిత స్థానం కల్పిస్తామని, వారి బాగోగులు చూసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. మధ్యాహ్నం 11:59 గంటలకు తెదేపా వెబ్‌సైట్ ద్వారా ఆయన తొలి సభ్యత్వాన్ని స్వీకరించారు. పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెదేపా ఓ రాజకీయ విశ్వవిద్యాలయమన్నారు. పార్టీలో సభ్యుడిగా ఉండటం ఓ గౌరవం, కార్డు ధరించడం స్టేటస్ సింబల్ అని చెప్పారు. తెదేపా పనైపోయిందన్న వారి పనే అయిపోయిందన్నారు. 2024లో జరిగింది ఎన్నికలు కాదు.. యుద్ధమని, జగన్ లాంటి రాక్షసుడితో చేసిన పోరాటంలో గెలుపు కార్యకర్తల విజయమని కొనియాడారు. ఇసుక, మద్యం విషయంలో ఎవరూ తలదూర్చవద్దని నేతలకు మరోమారు సూచించారు. ఇసుక విషయంలో ఎవరైనా దందా చేస్తే తిరుగుబాటు చేయాలని, ఏమైనా అంటే సీఎం చెప్పారని చెప్పండని పిలుపునిచ్చారు.

**ముఖ్యనేతల మూలాలన్నీ తెదేపాలోనే..** రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏ ముఖ్యనేతను చూసినా వారి మూలాలు తెదేపాలోనే ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. 'తెలుగువారిని మద్రాసీలు అని పిలిచే పరిస్థితి నుంచి తెలుగు జాతి ఉందని గుర్తింపు తెచ్చాం. ఇదంతా ఎన్టీఆర్ కృషి ఫలితం. కొన్ని కుటుంబాలకే పరిమితమైన అధికారాన్ని సామాన్యులకు చేరువ చేశాం. రాజకీయ కక్షలు, ఇతర కారణాలతో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం ప్రత్యేకంగా ఓ పాఠశాల నడిపిన ఏకైక పార్టీ తెదేపా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**కార్యకర్తల కోసం రూ.120 కోట్లు ఖర్చు చేశాం..** 'గతంలో కార్యకర్తలకు రూ.2 లక్షలున్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచాం. లోకేశ్ కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు కార్యకర్తల కోసం రూ.120 కోట్లు ఖర్చు చేశాం. ప్రమాదంలో మరణించిన 5,113 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.102 కోట్ల ప్రమాదబీమా సొమ్మును అందజేశాం. సహజంగా మరణించినవారి కుటుంబాలకు, ప్రమాదాల్లో గాయపడినవారికి రూ.18 కోట్లు, పేద విద్యార్థుల చదువుల కోసం రూ.2.5 కోట్లు అందజేశాం. 180 మంది విద్యార్థులు విదేశాల్లో చదివేందుకు ఆర్థిక సాయం చేశాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రాథమిక విద్య నుంచి పీజీ వరకు 4,732 మందిని చదివిస్తున్నాం. తెదేపా కుటుంబ పెద్దగా ఇందుకు గర్విస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**కార్యకర్తల్ని కాపాడుకుంటాం...** 'వైకాపా ఐదేళ్ల పాలనలో వేధింపులు, అరెస్టులు, దాడులతో తెదేపా కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టింది. కూర్చుంటే కేసు, నిల్చుంటే కేసు పెట్టింది. కానీ ఏ కార్యకర్త, నాయకుడూ వెనక్కి తగ్గలేదు. ఎవరూ జెండా వదల్లేదు. చాలా మంది ఆస్తులు, ప్రాణాలు కోల్పోయారు. ఓట్లేయించి గెలిపించిన కార్యకర్తల్ని, రాజకీయంగా త్యాగాలు చేసిన వారిని కాపాడుకోవడం ఇప్పుడు మన ముందున్న బాధ్యతలు. వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసుల్ని చట్టప్రకారం తొలగిస్తాం' అని చంద్రబాబు చెప్పారు. వైకాపా నేతలు రూ.30కే ఇసుక తోడతామని టెండర్లు వేసి, ఇసుక విధానంపై తప్పుడు సంకేతాలు తీసుకెళ్లేందుకు, కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూస్తున్నారని.. ఈ కుట్రల్ని తిప్పికొట్టాలని శ్రేణులకు సూచించారు. 'నా చుట్టూ కాదు.. నాయకుడెప్పుడూ ప్రజల చుట్టూ తిరగాలి. వారి సంక్షేమం కోసం ఏం చేశామో, ఏం చేయబోతున్నామో చెప్పాలి. ఒక్కో నాయకుడు ఎంత మందిని చేర్చారో పరిగణనలోకి తీసుకుంటాం. 45 రోజుల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేస్తాం. తర్వాత ఎన్నికల కమిటీలు పెడతాం. నేను కూడా శాశ్వత సభ్యత్వం తీసుకుంటాను' అని చంద్రబాబు తెలిపారు.

**పేరుపేరునా పలకరించి.. బాగోగులు తెలుసుకుని..** చంద్రబాబు తర్వాత రెండో సభ్యత్వాన్ని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీసుకొన్నారు. ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ తెదేపా అధ్యక్షుడు నరసింహులు, అండమాన్-నికోబార్ తెదేపా అధ్యక్షుడు మాణిక్యరావు, ఆయా ప్రాంత నేతలు, పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ కార్యకర్తలు, వైకాపా నేతల దాడిలో మరణించిన తోట చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులు, వైకాపా కక్ష సాధింపుల్ని ఎదుర్కొని పార్టీ కోసం ధైర్యంగా నిలబడ్డవారు ఆన్‌లైన్ ద్వారా పాల్గొని సభ్యులుగా నమోదయ్యారు. చంద్రబాబు వారిని పేరుపేరునా పలకరించి, బాగోగులు తెలుసుకొన్నారు. అండమాన్-నికోబార్ దీవుల్లోనూ తెదేపాను బలోపేతం చేస్తామని చంద్రబాబు వివరించారు. 'దేశంలో చాలా చోట్ల పార్టీ పెట్టమని కోరినప్పటికీ పెట్టలేదు. కానీ అండమాన్ వాళ్లు పట్టుపట్టి పార్టీ శాఖను ఏర్పాటు చేశారు. ఇటీవల అక్కడి మున్సిపాలిటీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చినప్పుడు ఇద్దరు తెదేపా కౌన్సిలర్ల సహాయాన్ని భాజపా తీసుకొంది' అని చెప్పారు. సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొనాలని పల్లా శ్రీనివాసరావు కోరారు. ప్రవాసాంధ్రులు కూడా పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవడానికి ముందుకొస్తున్నారన్నారు.

**దేశంలోనే ఎనిమిదో అతిపెద్ద పార్టీ ..** సభ్యత్వపరంగా దేశంలోనే తమది ఎనిమిదో అతి పెద్ద పార్టీ అని తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ప్రాణాలకు తెగించి ఈ ఎన్నికల్లో పోరాడిన తెదేపా శ్రేణులను పార్టీ చేరదీయాలని కోరారు. కార్యకర్తల అవిశ్రాంత కృషితోనే జగన్ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు.

**తెలంగాణలో ఇంటింటికీ వెళ్లి వివరిస్తాం ..** తెదేపా ప్రభుత్వ హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ, గ్రామగ్రామానికీ వెళ్లి వివరిస్తామని పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బక్కని నరసింహులు వివరించారు. జీవితాంతం తెదేపాలోనే ఉంటామని తెలిపారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ జీవితాన్ని ఇచ్చి, సంక్షేమ ఫలాల్ని పేదలకు అందించింది తెదేపా అని ఆ పార్టీ నేత నర్సిరెడ్డి అన్నారు. పార్టీకి తెలంగాణలో పునర్వైభవం తెస్తామన్నారు.

## గృహహింస చట్టంతో మహిళలకు రక్షణ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** మహిళల రక్షణకు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా గృహహింస చట్టం అమల్లో ఉందని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు



పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహహింస చట్టం ఆవిర్భావ దినోత్సవం పరిష్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భర్త, అత్తమామలు పెట్టే వేధింపులకు పలువురు మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీని నివారణకు గాను గృహహింస నివారణ చట్టం అక్టోబర్ 26 నుండి అమలులోకి వచ్చిందన్నారు. అదనపు కట్నం కోసం ఒత్తిడి చేయడం, వేధించడం, అవమానకర ధోరణిలో మాట్లాడటం ఆత్మాభిమానాన్ని కించపరచడం స్త్రీ మనోభావాలను దెబ్బతీయడం ఆమె జీతం కోసం వేధించడం చెడు అలవాట్లతో భార్యను డబ్బు కోసం శారీరక, మానసికంగా వేధించడం అనుమానంతో సూటి పోటీ మాటలతో వేధించడం వంటి చర్యలకు పాల్పడితే నిందితులకు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా విధిస్తారని అన్నారు. అదేవిధంగా కోడలు అత్తమామలను వేధించినా ఈ చట్టం కింద కేసు నమోదు చేయవచ్చని అన్నారు. అయితే ఇటీవల కొందరు మహిళలు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయడంతో విచారణ అనంతరం అరెస్టు చేయమని కోర్టు ఆదేశించిందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చందర్రావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**యాడికి అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో



ప్రారంభమైంది. సభ్యత్వ నమోదుకు పార్టీ ప్రతినిధులకు వంద రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదుకార్యక్రమం రెండు నెలలు ఉంటుందన్నారు. సభ్యత్వ కార్డు వ్యాలిడిటీ రెండు సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. ప్రత్యేక లింక్ ద్వారా ఎవరైనా తమ స్మార్ట్ ఫోన్ లో సభ్యత్వ నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ డడియాల ఆది నారాయణ, ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నరసింహ చౌదరి, నిట్టూరు సర్పంచ్ రాజారెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షు తాంద్ర విక్రమ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మధురాజు, వడ్డెర సంఘం అధ్యక్షులు బొట్టు శేఖర్, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు సుభాన్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి చంద్ర, వెంకటేష్, గోపి, భాష, మహమ్మద్, చంద్రశేఖర్ ,నెట్టికంటి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సెయింట్ ఫ్రాన్సిస్... హై స్కూల్ సాంస్కృతిక కార్యక్రమాలు




**పోలవరం అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** ఇటీవల జరిగిన సేతోమ్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించడం జరిగిందని . ఈ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా ఇరుసు మండల గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగాయని. ఈ పోటీలకు పోలవరం మండలంలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ తో పాటు మూడు స్కూల్స్ నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని. హెచ్ఎం టీనా కొరియా కోస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు అద్భుతంగా అందరిని ఆకట్టుకున్నాయని. అనేక బహుమతులు గెలుచుకున్నారని ఆమె తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఎం అభినందనలు తెలియజేశారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలి : కోండ్రుకోట సర్పంచ్ పైదా నాగరాజు**





**పోలవరం అక్టోబర్ 26 సూర్య న్యూస్** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని సర్పంచ్ పైదా నాగరాజు పిలుపునిచ్చారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలవరం మండలంలోని కోండ్రు కోట గ్రామం సచివాలయం పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఎస్ డైరెక్టర్ గంగుల అనిల్, సీనియర్ నాయకులు మేడే బతముక్కయ్య, నాయకులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హాస్పిటల్ కాలనీలో మాయ కుంట్లనారాయణ అంత్యక్రియలు పూర్తి చేసిన**

## యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**యాడికి అక్టోబర్ 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాసముంటున్న మాయకుంట్ల నారాయణ (73)చాలా రోజులుగా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడికి ఒక కొడుకు (మాయకుంట్ల నరసింహ) మాత్రమే



ఉండడం చేత బంధువులు ఎవరు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో యాడికి ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ తరపున సభ్యుల వెళ్లి మాయకుంట్ల నారాయణ చివరి మజిలీ ని పూర్తి చేయడం జరిగింది. కొడుకులు లేనివారికి బంధువులు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాని వారికి మీ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు ఎనలేనివని మాయకుంట్ల నరసింహ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, జొన్నల వెంకటేశు, సాకారే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావల సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది.

# సిటీ ఎమ్మెల్యే అధ్యక్షతన రైతు బజార్ వెతలు పరిష్కరించాలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** రైతుబజార్ లోసమస్యలు ఉంటే కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి ధర్నాలు చేయాలి తప్ప రైతు బజారుకు వచ్చే వినియోగదారులను ఇక్కట్లకు గురి చేసే విధంగా అక్కడి వ్యాపారులు చేస్తున్న ఆందోళనలు ఎంత మాత్రం తగవని ప్రయివేటు వ్యక్తులు ప్రవేశించి రైతు బజార్ లో ధర్నాలు చేయిస్తున్న ప్రణాళిక వెనుక రాజకీయ దళారీల దోహదంతో రైతు బజార్ అధికారుల ప్రమేయం వుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. రైతు బజార్ లో ధర్నాలు చేయడం నిషేధం చేయాలని అద్దె కట్టే వారు అద్దె కట్టని వారందరికీ నిర్ధిష్ట స్థలాలు కేటాయించి నిర్వహణ చేయించాలని సిటీ ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం నిర్వహించి అక్కడి సమస్యలు పరిష్కరించి అభివృద్ధిచేయాలని మూడు అంశాల వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు ప్రభుత్వంలో ఇక్కడి ఇంగ్లీష్ కాయగూరల రైతులు వై ఎస్ ఆర్ పార్టీ ద్వారా లబ్ధి పొందారని పేర్కొంటున్న ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. ఇంగ్లీష్ కాయగూరలు అమ్ముకునే రైతులకు అద్దె ప్రాతిపదిక మీద రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో నిర్ధిష్ట స్థలాలు కేటాయించి నిర్వహణ చేయగా గత ప్రభుత్వ హయాంలోనే ఇప్పుడు వున్న అధికారులు వున్నారని వారి వేధింపులు తట్టుకోలేక హైకోర్టు కు వెళ్లి వారి కొట్లు నిలుపుకున్న కేసు ఇంకా నడుస్తున్నదన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వివి ఎస్ వర్మ వర్గంకు చెందిన కొంతమంది గత నాలుగు నెలలుగా డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ను పిఠాపురం లో జరిగిన గ్రీవెన్స్ నందు తప్పుదారి పట్టించే తీరుగా తప్పుడు పిర్యాదు చేసారన్నారు. కాకినాడ రూరల్ కు చెందిన రైతుల బాగోగులు చూడాల్సిన రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ) జోక్యం లేకుండా కొందరు అనుచర బంధు వర్గం పేరుతో యాగీ చేయడం జరుగుతున్నదన్నారు. సిటీ పరిధిలో వున్న రైతుబజార్ కు ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు (కొండబాబు) అజమాయిషీ లేకుండా దొమ్మీ చేస్తున్న క్రమంలోనే దేగల జగదీష్ అనే అతి నిరుపేద యువరైతును కాయగూరల స్టాల్స్ నుండి రెండు రోజుల క్రితం




అనుచితంగా తరిమేశారన్నారు. అతనికి అధికారులు యధాస్థానం కేటాయించాలన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు కొట్లు కేటాయించి నప్పుడు భారీగా ఆక్రమించుకున్న వారి కొట్లు విస్తీర్ణం తగ్గించి కేటాయించకుండా అనుచిత పద్ధతిలో గెంటేసారన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చెప్పినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా గురువారం నాడు ఇంగ్లీష్ కాయగూరల రైతు స్థలాన్ని లేకుండా చేయడంతో ఇతర కాయగూరల వ్యాపారుల ఆకుకూరల వ్యాపారుల నడుమ గొడవలు సృష్టించే ప్రక్రియకు రైతు బజార్ అధికారులే రాజకీయ దళారీవర్గాల ఒత్తిడికిగురయ్యి కల్పన చేశారన్నారు. టుటౌన్ లో ఇరు వర్గాలు కేసులు పెట్టుకున్నారన్నారు. శుక్రవారం నాడు బజారు లో ధర్నా చేయడం ద్వారా వినియోగదారులను ఇక్కట్లకు గురిచేసారన్నారు. ఇలా ఎవరికి వారు అక్కడ వ్యాపారం చేసుకునే రైతులు ధర్నాలకు కొట్లాటలకు దిగితే రాజ్యాంగ విధానం ఏమవుతుందని ప్రశ్నించారు. అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనుచితంగా ధర్నాలకు పాల్పడిన వారిపైనా వారి వెనుక ప్రోత్సాహం చేసిన వారిపైనా పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బజార్ యావత్తూ అవినీతి అక్రమాల ఆక్రమణల పుట్టగా తయారయ్యిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో వున్న దళారుల జాడ్యం వదలడం లేదన్నారు. అయిదేళ్లుగా వున్న అధికారుల బదిలీ జరగలేదన్నారు. కాంట్రాక్ట్ పద్ధతి లో ముగ్గురు సిబ్బంది 15 ఏళ్లుగా ఇక్కడే వుండటం వలన సమస్యలు పెరుగుతు న్నాయన్నారు. రాష్ట్ర రైతు బజార్ రూల్స్ ప్రకారం నిర్వహణ చేయాలన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే పర్యవేక్షణ లేకుండా చేస్తున్న నిర్వహణ వలన సమస్యలు ఎక్కువయ్యి రావణ కాష్టంగా మారడానికి కారణంగా పేర్కొన్నారు. రైతు బజార్ లో వివాదాలకు స్వస్తి పలికి కిరాణా ఫ్రూట్స్ మసాలా ఆకుకూరలు కాయగూరలు ఇంగ్లీష్ కాయగూరలు అమ్ముకుంటున్న రైతులను ముందుగా గుర్తించి బినామీలను లీజుదారులను తొలగించి దుకాణాల నిర్వహణ చేపట్టే కఠిన చర్యలు అమలు చేయాలన్నారు. అద్దె ప్రాతిపదిక దుకాణాలు యధావిధిగా వుంచి అద్దెలేని ప్రాతిపదిక దుకాణాలు యధాస్థానం కల్పించి వారం వారం లాటరీ విధానం లేకుండా ఎవరి వస్తువులు వారు విక్రయించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు ఫోటో వారు విక్రయించే వస్తువులు వారికి కేటాయించిన స్థలం కొలతలతో బోర్డు ఏర్పాటు చేయిస్తే వారం వారం తగాదాలు పడాల్సిన అవసరం లేదన్నారు. వారం వారం లాటరీ పద్ధతి వలన దళారుల అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్న దుస్తితి వుందన్నారు. సి సి కెమెరాల నిర్వహణ లేక పోవడం వలన రాత్రి వేళల్లో అసాంఘిక శక్తులు చేరి గంజాయి అడ్డాగా మార్చుతు న్నారన్నారు. ఓవర్ బ్రిడ్జి దిగువ రెండు కానులను పార్కింగ్ కి వినియోగం చేయకుండా తోపుడు బండ్లు పెట్టించి సొమ్ములు చేసుకుంటున్న దురవస్థ వుందన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అభిప్రాయం తో రైతు బజార్ అవస్థలు తొలగిస్తామన్నారు.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి ఒక్కరికీ కొండంత అండ

**టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**కాకినాడ బ్యూరో గోకవరం అక్టోబర్ 26 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని తద్వారా కుటుంబానికి అండగా ఉంటుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు



మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గోకవరం మండలంలో తంటి కొండ, గాదేల పాలెం, ఇటుకాయల పల్లి, కృష్ణుని పాలెం గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. తంటికొండ గౌరీదేవి ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ముందుగా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు కు మొదటి సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి అండగా చంద్రన్న బీమా ఐదు లక్షలు సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షలు అందించే వారిని వైసీపీ ప్రభుత్వంలో ఎవరికీ బీమా సౌకర్యం కల్పించలేదని మళ్లీ మన ప్రభుత్వంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పిస్తుందని చంద్రన్న బీమా కూడా తొందరలోనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుక కు గ్రామాల్లో అందరూ సహకరించి నీమా నియమాలు అందరికీ తెలియజేయాలని ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించడంలో జ్యోతుల నెహ్రూ కీలకపాత్ర పోషించారని మనందరం కష్టపడి పట్టబద్దుల ఓట్లు నమోదు చేయించి అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కన్న బాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జనప రెడ్డి బాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోస్ బాబు, అనుకూల శ్రీకాంత్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, బదిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, పెద్దాడ వెంకన్న దొర, గునిపే భరత్, బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ, నాగం వెంకటపతి, మలిరెడ్డి సిరి, గెడ్డం బాబు, బీసెట్టి వెంకన్న, వెలిశెట్టి వెంకన్న దొర, సాలాపు నలమహారాజు, గల్లా రాము, మండిగ గంగాధర్, బదిరెడ్డి రవి, కొంగరపురాజు ,చింతల నాగేశ్వర రావు, గండిపూడి శ్రీధర్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మృతి

**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలోని సుద్దుకుంటపల్లి గ్రామ పరిధిలో పనిచేస్తున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆంజనేయ నాయక్ అనారోగ్యంతో మృతి చెందినట్లు



స్థానిక పోలీసులు తెలిపారు. మృతుని స్వస్థలం నాగినాయని చెరువు తండాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు అందించిన వివరాల మేరకు మండల కేంద్రంలోని నక్కలగుట్ట కాలనీ సమీప ప్రాంతంలోని గుట్టలో ఒక వ్యక్తి మృతి చెంది పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శవం ఉన్న చోటుకు వెళ్లిన పోలీసులు ఆర తీయగా ఆంజనేయులు నాయక్ గా గుర్తించారు. మృతునికి భార్య సాకే బాయ్ ( ఏఎన్ఎం ) ఒక కుమారుడు ఉన్నారు. గతంలో మృతునికి ఫిట్స్ వ్యాధి ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. అయితే మరొక కారణాలు పురుగుల మందు తాగి చనిపోయినట్లు కొందరు పేర్కొంటున్నారు. ఏదేమైనా పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే లేకపోతే**

## కఠిన చర్యలు తప్పవు

**పెడన అక్టోబర్ 26 సూర్య న్యూస్:** పట్టణంలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై జి సత్యనారాయణ అన్నారు. మెయిన్ రోడ్ లో ఆటోలు ఎక్కడబడితే అక్కడ ఆపుకోవటంతో ట్రాఫిక్ నిలిచి పోయి ఇబ్బందులకు గురవుతు న్నారని, పాదచారులు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ పేడన పట్నంలోని బంటుమిల్లి రోడ్డు సెంటర్లో నిలిచి ఉన్న ఆటోలను చెక్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ తో



పాటు బండి కాగితాలు కూడా పరిశీలించారు. కాగితాలు లేని వారికి అపరాధ రుసుము కట్టించారు. మచిలీపట్నం నుండి బంటుమిల్లి వెళ్లేందుకు బస్సులు మలుపులో తిరగటం కష్టం కావడంతో వాటి ఎదురుగా ఆటోలు కూడా నిలిపి ఎందుకు తీయకపోవడంతో ట్రాఫిక్కు 100 మీటర్ల వరకు నిలిచిపోతుంది. రోడ్డు కార్నర్లో ఆటోలు నిలుపు రాదని దూరంగా నిలుపుకోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటానని డ్రైవర్లకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఏ ఒక్కరిని వదిలిపెట్టనని, ఒకటికి రెండుసార్లు ఇదేవిధంగా అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హుకుం జారీ చేశారు. సాధారణ సమయంలో కూడా ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్కు ఉంటుంది రోడ్లు చిన్నగా ఉండటంతో దుకాణాల ముందు వాహనాలు ఆపుతుండో వెళ్లే వారికి ఇబ్బందులు కలుగుతుంది. స్థానిక బంగ్లా స్కూల్ నుంచి బంటుమిల్లి రోడ్డు చివర వరకు రోడ్డును ఎక్స్టెన్షన్ చేస్తే తప్ప ఈ ట్రాఫిక్కుకు విముక్తి కలుగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్డు డివైన్ చేసేందుకు మున్సిపాలిటీ వారు ఐదారుసార్లు మార్కింగ్ ఇవ్వడం కూడా జరిగింది .అయినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు గవర్నమెంట్ వచ్చినప్పుడల్లా మార్కింగ్లు ఇవ్వడం తో సరిపుచ్చుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్య పోవాలి అంటే రోడ్డు వెడల్పు చేయటమే ఒకటే మార్గమని చిరు వ్యాపారులు చెప్తున్నారు. ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించకుండా స్థానిక ఎస్సై జి సత్యనారాయణ చర్యలు తీసుకోవడంతో ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయాలలో మచ్చలేని మనిషి కాంగ్రెస్ లో సుదీర్ఘంగా 35 సం నాయకుడు

**కాతేరు మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ ఆచంట వెంకట సుబ్బారాయుడు మృతి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 26 సూర్య న్యూస్** రాజమండ్రి రూరల్ కాతేరు మాజీ గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ ఆచంట వెంకట సుబ్బారాయుడు కొన్ని అనారోగ్యకారంగా నిన్న మృతి చెందారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో జక్కంపూడి రామ్మోహనరావు,తో ప్రయాణం చేసి కాతేరు గ్రామ అభివృద్ధి కోసం పాటుబడి కాతేరు గ్రామంలో ఇల్లులేని నిరుపేద కుటుంబాలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇల్లు కట్టించే విషయంలో పేదల అండగా ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డి



చనిపోయిన తర్వాత కూడా కాతేరు గ్రామంలో పేదల ఇల్లాలు స్థలాలు పట్ల నిలిచిన ఏకైక వ్యక్తి ఆచంట వెంకట సుబ్బారాయుడు వారి మరణించడం కాతేరు గ్రామానికి తీరనిలోటని వారి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కార్యకర్తలకు ఐదు లక్షల బీమా సౌకర్యం: కాగిత

**పెడన అక్టోబర్ 26 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించిందని పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ నమోదును చేపించుకోవాలన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించామన్నారు. ప్రమాదాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో ప్రతి కార్యకర్త కుటుంబం బాగుండాలని పార్టీ వారికి అండదండలుగా నిలవాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,పార్టీ అధ్యక్షులు




తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ప్రతి ఒక్క కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గం మొత్తం 75000 సభ్యత్వాలు అవుతాయని అంచనా వేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బొడ్డు వేణుగోపాలరావు, పెడన పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, పెడన మండల అధ్యక్షుడు సలపాటి ప్రసాద్ ,బంటుమిల్లి మండల అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, కృత్తివెన్ను మండల అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి ఒడుగుతులసిరావు,15వ వార్డు మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పామిడి వాసులు

**పామిడి అక్టోబర్ 26 సూర్య న్యూస్** మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయం నందు అభిమానుల మధ్యలో తెలుగుదేశం పార్టీ



కార్యకర్తల శనివారం జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల్లో పామిడి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఉప్పర రామాంజనేయులు రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎందుకంటే కాలంలో కార్యకర్తలు అభిమానులు కాపాడే నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ గౌడ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుగంధర్,చిరంజీవి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక

**నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి**

**ఎకరానికి 40 బస్తాల చొప్పున నష్టపరిహారం అందించాలి**

**విత్తన కంపెనీలు డీలర్స్ బాధ్యత వహించాలి**

**ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్**

**సుజాతనగర్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** సుజాతనగర్ మండలంలోని పలు గ్రామాలలో వరి పంట రైతులు (ఎం టీ యూ 12. 62) వరి రకం విత్తనాలను ఈ ఏడాది ఖరీఫ్





సీజన్లో పంట వేశారు. 160 రోజులు లకు రావలసిన వరి పంట 100 రోజులకి కంకి ఈనింది కొంత పొట్ట దశకు మరికొంత కంకి దశకు వచ్చింది ఏపుగా పెరిగిన వరి మాత్రం నాలుగు రకాలలో రూపాంతరం చెందడంతో పంటను గమనించిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు సుమారు 350 ఎకరాలలో 150 మంది రైతులు 450 ప్యాకెట్ల వరి విత్తనాలను విక్రయించి సాగు చేశారు.రైతులు ద్వారా ఆ విషయం తెలుసుకున్న ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ జిల్లా రైతు సంఘం నాయకులతో కలిసి (ఎం టీ యూ 12. 62) రకం వరి పంటలను పరిశీలించి విక్రయించిన డీలర్స్ తో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎకరానికి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంటలను సాగు చేస్తే నాణ్యతలేని విత్తనాలను తెలియక వాడటం వలన రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు నష్టపోయిన ప్రతి ఎకరానికి 40 బస్తాలు చొప్పున నష్టపరిహారం రైతులకు అందించాలని దీని బాధ్యతను డీలర్స్ కంపెనీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు నష్టపోయిన రైతులకు కంపెనీ తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని లేనిపక్షంలో ఆందోళనలో ఉధృతం చేస్తామని రైతులకు న్యాయం జరిగేదాకా రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీను రైతు సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, రైతు సంఘం నాయకులు తాళ్లూరి ధర్మారావు, సిపిఐ నాయకులు వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, మేకల వెంకటేష్, ముక్కెర మురళి, మదన్ సింగ్, గణేష్ కిలారి రామచంద్రరావు, భాగం రామ్మోహన్ రావు, సత్యం చింతల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### లేపాక్షి లోని ఓరియంటల్ పాఠశాల లో

# ఉచిత వైద్య శిభిరం

**హిందూపురం అక్టోబర్ 26సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి నందు జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో శనివారం




అనంతపురం మార్క్ హాస్పిటల్ సౌజన్యంతో లేపాక్షి మండల నాయకుడు లోకేష్ సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ వైద్య శిబిరం లో దాదాపు 200 మందికి పైగా చికిత్స చేయించుకున్నారు. దాదాపు నాలుగు వేల రూపాయలు ఖర్చు అయ్యే చికిత్సలు ఉచితంగా అందించారు. ఏదైనా చికిత్స అవసరమైన వారికి అనంతపురం లోని మార్క్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శాస్త్రచికిత్సలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఆనంద్ కుమార్,జనసేన హిందూపురం పట్టణ అధ్యక్షులు చక్రవర్తి, కొల్లకుంట శేఖర్, లేపాక్షి జనసేన నాయకులు నరేష్,మల్లికార్జున, బీజేపీ నాయకులు బద్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

### పశు గణన గోడ పత్రికను ఆవిష్కరించిన

# ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం అక్టోబర్26 సూర్య న్యూస్:** 21 వ అఖిల భారత పశు గణన ప్రారంభం సందర్భంగా సంబధిత గోడ పత్రికను పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి కొత్తపేట



ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పశు గణన కార్యక్రమం ప్రారంభమైందని అందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అక్టోబర్ 25, 2024 నుండి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు జరిగే ఈ పశుగణన కార్యక్రమం భవిష్యత్తులో పశు పోషణ రంగంలో పలు పథకాల రూపకల్పనకు, మందులు, టీకాలు, నట్టల నివారణ మందుల లభ్యతకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ పశుగణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్ల కుటుంబాలకు చెందిన పశువుల వివరాలు సేకరించి ఆన్‌లైన్, వెబ్ అప్లికేషన్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బుల్లితాత, యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ,వాసంశెట్టి సత్యనారాయణ, రొట్ట రమణ పశుసంవర్ధక ఉద్యోగులు,పశువైద్యులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ రూపంలో కదిలి వచ్చిన వైకుంఠవాసుడు


**సూర్యప్రభ వాహనంపై వాడపల్లి వెంకటేశ్వరుడు భక్తులకు దర్శనం**

**కొనసాగుతున్న ఏడువారాల వెంకన్న 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు**


**ఆత్రేయపురం అక్టోబర్26 సూర్య న్యూస్:** భక్తులను కరుణించక ఆ వైకుంఠ వాసుడే ఏడువారాల వెంకన్న







శ్రీకృష్ణుడు అలంకరణ రూపంలో దర్శనం ఇచ్చాడు. కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి శనివారం 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆ శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీకృష్ణుని రూపంలో సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ బ్రహ్మోత్సవాలకి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు లక్షలాదిగా శనివారం తరలివచ్చారు. అర్చక స్వాములు వేద పండితులు వేదమంత్రాలతో మంత్రపుష్పం నీరాజనం వివిధ రకాల పూజా కార్యక్రమాలు స్వామివారికి సమర్పించారు. ఉదయం 9 గంటలకు సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యా హవచనము, సప్తకలశారాధన, మహాస్నపనము, ప్రధానహోమములు. నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వితరణ. 10 గంటలకు సూర్య ప్రభ వాహనంపై శ్రీకృష్ణ అలంకరణ చేసి ఆలయ పరిసరాలలో ఊరేగించారు. సాయంత్రం 5. గంటలకు స్వస్తివాచనము, ప్రధాన హోమములు, "సహస్ర దీపాలంకరణ సేవ", దిగ్దేవతా బలిహరణ, విశేషా పూజలు చేశారు. 7. గంటలకు మోహిని అలంకరణతో భక్తులకు





వెంకటేశ్వర స్వామి కనిపించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని పల్లకిని మోసారు. వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ చక్రధరావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, వారి దంపతులు కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేక ప్రైవేటు బస్సులు, ఉభయగోదావరి జిల్లాల ముఖ్యమైన పరిసరాలలో భక్తులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు చూసేందుకు ఎల్.ఈడి టీవీలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. శనివారం ఒక్కరోజే స్వామివారి ఆదాయం భక్తులు వివిధ రూపాల్లో సుమారు 31 లక్ష రూపాయలు భక్తులు సమర్పించారు. అర్చక స్వాములు వెంకటేశ్వర స్వామిని వివిధ రకాల పూలతో ఎంతో అందంగా అలంకరించారు. వచ్చిన భక్తులు ఆలయం వారి ఏర్పాటుచేసిన దేవాని దేవతల వేషధారణలు, హిందూ సంస్కృతి నృత్యాలు, నాట్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### సభ్యత్వ నమోదులో మంత్రాలయ నియోజకవర్గం

# ప్రథమ స్థానంలో నిలపాలి

**మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండలం చిలకలడోన గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం నారా చంద్రబాబు నాయుడు ,ఐటీ శాఖ



మంత్రి నారా లోకేష్ చేపట్టిన గొప్ప టీడీపీ సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేస్తుంది తెలుగుదేశం ప్రభుత్వమని అలాగే రాష్ట్రంలోనే మంత్రాలయ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వన్ని ఎక్కువ మంది కార్యకర్తలకు ఇప్పించి ప్రథమ స్థానంలో నిలపాలని మాట్లాడడం జరిగింది. అలాగే వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా ఉంటుంది. వైసీపీలో ఉండి చస్తే రూపాయి కూడా ఇవ్వరు. వేలకోట్లు ఉన్నోళ్లు కూడా ఆస్తుల కోసం రోడ్డెక్కారు ఈ వైసీపీ వాళ్ళు..కానీ నీ మన కుటుంబాల కోసం మన సీఎం అలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచి మన పాలిట దేవుడయ్యారు అని ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలడోన సర్పంచ్ హనుమంతు,రామకృష్ణ, తిక్కయ్య,మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొవ్వూరు రైల్వే స్టేషన్‌కి...

# హాల్టింగ్ ఇచ్చిన రైల్వే శాఖ

**కొవ్వూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** దూరప్రాంతాల నుంచి తిరుపతికి నడుస్తున్న కొన్ని రైళ్లకు ప్రయోగాత్మకంగా కొన్ని స్టేషన్లలో ఆరునెలలపాటు హాల్టింగ్ ఇవ్వాలని రైల్వే అధికారులు నిర్ణయించారు దీనివల్ల ఆయా ప్రాంతాలవారు తిరుపతి వెళ్లడానికి సులువుగా




ఉంటుందని, ఆయా స్టేషన్ల నుంచి ఆదాయం కూడా వస్తుందని అధికారులు భావిస్తున్నారు. రైల్వే భావించిన విధంగా ఆరు నెలల కాలంలో ఆదాయం బాగుంటే వాటిని అలాగే కొనసాగిస్తారు ఒకవేళ ఆదాయం రాకపోతే ఆరునెలల తర్వాత హాల్టింగ్ ను నిలిపివేస్తారుప్రస్తుతం నడుస్తున్న రైళ్లను ఆయా స్టేషన్లలో ఆరునెలలపాటు ప్రయోగాత్మకంగా ఆపిచూస్తారు దేశవ్యాప్తంగా రైల్వే ఈ విధానాన్ని అమలు చేస్తోంది రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని నివారించేందుకు, మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు భారతీయ రైల్వే రోజురోజుకు మార్పు చెందుతూ వస్తోంది అందులో భాగంగానే సెమీ హైస్పీడ్ రైళ్లు వందేభారత్, జన్ సాధారణ్ రైళ్లు ప్రవేశపెడుతోంది వచ్చే ఏడాది తొలి బుల్లెట్ రైలు పట్టాలెక్కబోతోంది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రెండు రైళ్లను భారతీయ రైల్వే సొంతంగా తయారుచేయబోతోంది తర్వాత వీటిని విదేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంది హాల్టింగ్ ఇచ్చిన రైల్వే నంబర్స్ నెంబరు 17479 పూరీ–తిరుపతి, 17406 తిరుపతి – పూరీ రైళ్లు, 17481 బిలాస్ పూర్ – తిరుపతి, 17480 తిరుపతి – బిలాస్ పూర్ రైళ్లు ఆరునెలలపాటు రాజమండ్రికి సమీపంలోని కొవ్వూరు రైల్వేస్టేషన్ లో హాల్టింగ్ ఇచ్చారు.

# టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**ప్రమాద బీమా ఐదు లక్షలకు పెంపు**

**సోమందేపల్లి అక్టోబర్ 26 సూర్య న్యూస్** టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియను శనివారంమండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలోనాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగ





కన్వీనర్ సిద్ధలింగప్ప మాట్లాడుతు గతంలో తేదేపా కార్యకర్తకు ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనల వల్ల మరణిస్తే 2 లక్షలు వచ్చేదనీ,ఇప్పుడు తమ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు దానిని 5 లక్షలు కు పెంచారని తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపికి 70 లక్షల మంది సభ్యులు సభ్యులుగా ఉన్నా రన్నారు. ప్రతీ తేదేపా కుటుంబం బాగుండాలనే సంకల్పంతోఈ నిర్ణయం తీసుకు రావడం జరిగిందన్నారు. అదేవిధంగ మాజి జెడ్పిటిసి వెంకటరాముడు మాట్లాడుతు తేదేపా కార్యకర్త తన ఇంటిలోని సభ్యులందరితో సభ్యత్వం చేయించాలన్నారు. కార్యకర్తలు మనోధర్యం కోల్పోకుండా వారి కుటుంబాలు బాగుపడాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్సి నీరు గంటి చంద్రశేఖరమాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోనులోనే తేదేపా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని,దానిని ఏలా చేసుకోవాలో,ఏ విధంగ సభ్యత్వం పొందాలని ఆనంద్,గోపాల్,మహేంద్ర లతో మొబైల్ ఫోన్లలో నమోదు ప్రక్రియ చేసి చూపించారు. నేడు మొదలు పెట్టిన ఈ సభ్యత్వం నమోదు గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్ళి చేసేలా ప్రణాలిక సిద్ధం చేసామన్నారు,ప్రతి తేదేపా కార్యకర్త ఈ సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్ర మంలో నాయకులు డివి ఆంజనేయులు, చల్లాపల్లి రామకృష్ణ, తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరిదాస్,పట్టణ అద్యక్షులు వడ్డి సూరి,శరత్ చంద్ర,చాకార్లపల్లి శ్రీరాములు, సోమందేపల్లి మండల తేదేపా కార్యదర్సీ సూరి,ఆకుల రమన,రామిరెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు...

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కొత్తగూడెం, పాల్వంచ పరిసర గ్రామాలతో
# కుడ ఏర్పాటుకు జీవో జారీ

**కూనంనేని విజ్ఞప్తితో సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం**

**జంట పట్టణాల అభివృద్ధికి కుడ దోహదపడుతుంది:కూనంనేని**

**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డవలప్మెంట్



అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తా యని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ' ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

## కూనంనేని కి హృదయపూర్వక ధన్యవాదాలు

**తెలియజేసిన సిపిఐ నాయకులు**



**సుజాతనగర్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** సుజాతనగర్ ఉమ్మడి గ్రామపంచాయతీని కార్పొరేషన్ లో విలీనం చేసి సుజాతనగర్ మండల అభివృద్ధికి బాటలు వేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి సుజాతనగర్ మండల పార్టీ తరఫున మండల కార్యదర్శి కామ్రేడ్ భూక్యా దస్రు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, మండల సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు కేశవరావు, మదన్ సింగ్, మూడు గణేష్, రాజేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## రహదారుల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే



**కొవ్వూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారంనాడు కొవ్వూరులో ఉన్న మెరకవీధి ట్యాంక్ నుండి బస్ స్టాండ్ రోడ్డు వరకు మరమ్మత్తు పనులకు ఆయన శంకుస్థాపన చేసారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, టీడీపీ నాయకులు కంఠమని రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నర్రవాడ గిరిజన కాలనీ లో
# ఉచిత వైద్య శిబిరం

**సీజన్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి**

**మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పేదల పట్ల నిత్యం పరితపించే వ్యక్తి మేకపాటి మాల్యాద్రి నాయుడు**

**దుత్తలూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండలంలోని నర్రవాడ శ్రీ వెంగమాంబ ఎస్టీ గిరిజన కాలనీలో జిల్లా కిషన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి



నాయుడు, నర్రవాడ వి ఆర్ ఓ మాల్యాద్రి సహకారంతో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ,అలాగే సీజన్ వ్యాదుల విషయం లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.అదేవిధంగా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, నర్రవాడ ప్రభుత్వ వైద్యశాల వారి సహకారంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హరీష్ మాట్లాడుతూ, శ్రీ వెంగమాంబ దొడ్డ కొండ చివరి ప్రాంతంలో ఉండే గిరిజనుల ఆరోగ్య సమస్యల ను దృష్టిలో ఉంచుకొని, చిన్న పిల్లలకు వ్యాక్సిన్,అలాగే గర్భవతులకు ఐరెన్ ట్యాబ్లెట్లు, అందచేశారు.అనంతరం ప్రతి ఒక్కరూ కూడా గోరు వెచ్చని నీరు త్రాగాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు చుండి హరిగోపాల్ రెడ్డి, సూపర్వైజర్ఎస్ కె రియాజ్,ఎం రహిజ, కే సూర్యవతి, ఏఎన్ఎంలు వి రమాదేవి, సుబ్బారత్నం, ఆశాలు,ఈ రిట, బి సుభాషిని పాల్గొన్నారు.

### అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ (DCO)తో
# మర్యాద పూర్వక భేటీ



**గుంతకల్లు అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ తో గుంతకల్లు పట్టణం లోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మర్యాద పూర్వక భేటీ అయ్యారు.నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉదయశ్రీ కి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది గీతాంజలి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే మనమంతా
# స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించగలుగుతున్నాము

**:జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు ఈరోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి,ముర్రేడు వాగు బ్రిడ్జి,గణేష్ టెంపుల్,సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు ఎస్సైలు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్





అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి,విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

### పశుగణన 21వ అఖిలభారత
# పోస్టర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గ మండలాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ అఖిలభారత పశుగణన



25/10/2024 నుండి 28/02/ 2025 వరకుకొనసా గుతుంది. ఈయొక్క పశుగణన 21వ అఖిలభారత పోస్టర్ ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి నుండి పశువులు,జీవాలు డేటా సేకరించి లైవ్ స్టాక్ సెన్సెస్ యాప్ లోఆన్లైన్ చేయడం జరుగుతుంది.రైతులందరూ మీ యొక్క పశువుల సమగ్ర సమాచారాన్ని అందించి సహకరించగలరని వెటర్నరీ డాక్టర్స్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్స్ శంకర్ రావు ఎ.డి విహెచ్ మిర్యాలగూడ,డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్ తుంగపాడు,డాక్టర్ దుర్గా రమాదేవి ఆలగడప,డాక్టర్ సందీప్ దామరచర్ల,డాక్టర్ స్వప్న కొండ్రపోలు,డాక్టర్ మేఘ్యనాయక్ అడవిదేవులపల్లి,పశు వైద్య సిబ్బంది జానీ పాషా,అసిము, శ్రీకాంత్,గోపాలమిత్ర,సూపర్వైజర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత జాతీయ పశుగణన ప్రారంభం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ డివిజనల్ పశు సంవర్ధక శాఖ డిడి. డాక్టర్ మోసెస్ వెస్లీ ఆధ్వర్యం లో అఖిలభారత జాతీయ పశు



గణన ప్రారంభించటం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిడి. డాక్టర్. మోసెస్ వెస్లీ మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జాతీయ పశు సంవర్ధక శాఖ వారు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ వారితో అనుసంధానం చేసుకుని ప్రతి గ్రామంలో పశు గణన ను 2024 అక్టోబర్ – 25 నుండి 2025 ఫిబ్రవరి 28 వ తేదీ వరకు 4 నెలల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారుగేదెలు ఆవులు,మేకలు, గొర్రెలు ఇలా 16 రకాల పశువులు జీవాల సంఖ్యను లెక్కించి సంబందిత యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.పశు గణన లెక్కించిన తరువాత గుర్తుగా ఇంటికి స్టిక్కర్ అంటించటం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారుల తో కలిసి డిడి. డాక్టర్ మోసెస్ వెస్లీ పశుగణన కర్తలకు సహాయ కిట్లు అందజేశారు.పాడి రైతులు అంతా పశు గణన అధికారులకుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడి. డాక్టర్ వెంగళరావు ఏడి. డాక్టర్ కృష్ణమూర్తి వి.ఏ.యస్.డాక్టర్. ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### బి ఆర్ కె ఆర్కిటిక్ విభాగంలో ఫస్ట్ క్లాస్
# సాధించిన బలుసు హేమంత్

**దేవరపల్లి అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండలం లో పల్లంట్ల గ్రామం నకు చెందిన విద్యార్థి బలుసు మెహర్ శ్రీరామకృష్ణ మహంత్ , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్, కేరళ రాష్ట్రం లో బి.ఆర్.క్, ఆర్కిటెక్చర్ విభాగంలో ఫస్ట్ క్లాస్ సాధించిన సందర్భంగా శనివారం నాడు మెరిట్ అవార్డుగా లక్ష రూపా యలు చెక్కు మరియు షీల్డ్, సర్టిఫికెట్స్, ఎన్.ఐ.టి డైరెక్టర్స్ మరియు స్పాన్సర్ చేతుల మీదుగా



అందించినారు. ఈ సందర్భంగా మహంత్ మాట్లాడుతూ అవార్డుగా ఇచ్చిన లక్ష రూపాయలు మానవత సేవ కార్యక్రమాలకు వినియోగిస్తానని తెలియజేసినారు. మరియు గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం చేసి ప్రతిభతో జాతీయ స్థాయిలో ఆర్కిటెక్చర్ లో మొదటి స్థానంలో ఉన్న ఎన్.ఐ.టి , కాలికట్ లో ఫ్రీ సీట్ దక్కించుకొని ఐదు సంవత్సరాలు కోర్స్ పూర్తి చేసుకున్నాడు, ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులైన మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులను గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభినందనలు తెలిపారు.

## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**జగ్గయ్యపేట అక్టోబర్26 సూర్యన్యూస్** నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 50శాతం ఓటర్లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకోవడమే లక్ష్యంగా అందరం సమిష్టిగా కలిసి పని




చేద్దామని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శనివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పాల్గొని ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపును ఒక అదృష్టంగా భావించి ఆయన సంతృప్తి చెందేలా ప్రతి ఒక్కరం సభ్యత్వ నమోదును చేపట్టాలని అన్నారు.అనుకోని ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే సొంతవారే పట్టించుకోని ఈ రోజుల్లో చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దదిక్కుగా తమ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటున్నారని తెలిపారు చనిపోయిన వెంటనే మట్టి ఖర్చుల కింద రూ 10,000 ఇవ్వడమే కాకుండా ఐదు లక్షల ప్రమాదభీమా అందజేయనున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్చుకోవడానికి కృషి చేయాలన్నారు.అధిక సభ్యత్వాలు చేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును
# ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**రూ.1లక్షతో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న కృష్ణప్రసాదు ...పలువురు ముఖ్యనాయకుల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేసిన కేపి**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. టీడీపీ సభ్యత్వ నమోదుకు ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా రూ.1 లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీలో శాశ్వత సభ్యత్వాన్ని కేపి తీసుకున్నారు. తొలుత గొల్లపూడి వన్ సెంటర్లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గంలో పలువురు ముఖ్య నాయకుల సభ్యత్వాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్వయంగా నమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రారంభం సందర్భంగా శాశ్వత సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉంది.తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు



ఎప్పటికీ అవసరం.దార్శనికులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పురోగమిస్తుంది. మైలవరం నియోజకవర్గ ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి సభ్యత్వం తీసుకోవాలని కోరుతున్నాను. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం, విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం అందించనుంది తెలుగుదేశం పార్టీ. మైలవరం నియోజకవర్గంలో గతంలో ఉన్న సభ్యత్వాలు కంటే రికార్డు స్థాయిలో ఈసారి టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయిస్తాం.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా ఉద్యమస్ఫూర్తితో సభ్యత్వాలు నమోదు చేసుకోవాలి అందరితో నమోదు చేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నేప్రసాద్ (అన్నా) ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహానందిశ్వరుని సన్నిధిలో
# డీ ఈ ఓ పూజలు : జనార్ధన్ రెడ్డి

**మహానంది అక్టోబర్ 26 సూర్య న్యూస్** మహానందీశ్వరుని సన్నిధిలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన



ఆయన కు ఎం ఈఓ రామసుబ్బయ్య, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు రావు లు కండువా కప్పి వేదాశీర్వచనంతో పాటు స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించేముందు స్వామివారి దర్శనానికి వచ్చానని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి లోటుపాట్లు ఏవైనా ఉంటే సరిచేసేవిదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ చేసి ఒకరోజు రాత్రి అక్కడే బస చేసి విద్యార్థులకు ఏసమస్యలు ఉన్నాయో తెలుసుకుని సాలుచేస్తామన్నారు.వారి వెంట ప్రధానోపాధ్యాయులు బాలిరెడ్డి, వెంకట రెడ్డి,హనుమంత రావు, ఎం ఆర్ పి చిన్న తిమ్మయ్య,ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలో వ్యాపార రంగం
# పుంజుకుంటుంది

: ఎంపి కేశినేని శివనాథ్

**డైమండ్ జ్యువెలరీ షో రూమ్ ప్రారంభించిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె**

**విజయవాడ అక్టోబర్ 26 సూర్య న్యూస్** గత ఐదేళ్లుగా విజయవాడలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి ఆసక్తి చూపించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని ప్రాంతం విజయవాడలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి ముందడుగు వేస్తున్నారు.ఇది శుభపరిణామమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ బందర్ రోడ్డు లో శేష సాయి కళ్యాణ మండపం లో నూతనంగా ఏర్పాటు చేసిన బృహస్పతి ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువలరీ మెగా షోరూమ్ ను శనివారం ఎంపి కేశినేని శివనాథ్ ,ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ప్రారంభించారు.ఆ తర్వాత జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం షోరూమ్ అధినేతలు శ్రీరాం సీతారామ్మూర్తి, శ్రీరాం జయరాముడు ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా సతీమణి సుజాత పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం


**100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** పట్టణంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి స్వగ్రాంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బి విజయ నాగేశ్వర్రెడ్డి



ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా175 నియోజకవర్గాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు ప్రారంభించారు.సభ్యత్వ నమోదులో భాగంగా పార్టీ సీనియర్ కార్యకర్త రూ.100 కట్టి ఎమ్మెల్యే చేతుల మీదుగా మొదటి సభ్యత్వాన్ని తీసుకున్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని శుక్రవారం ఎమ్మెల్యే టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.100లు కట్టి సభ్యత్వం తీసుకుంటే రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ప్రమాద బీమా వర్తిస్తుంది.రూ.లక్ష కడితే పార్టీలో శాశ్వత సభ్యత్వం లభిస్తుంది. ప్రమాదవశాత్తూ చనిపోతే మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు తక్షణసాయం అందజేస్తారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం ఆర్థికసాయం అందిస్తారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటకు కొత్త సిఐ



**జగ్గయ్యపేట అక్టోబర్ 26 సూర్యన్యూస్** జగ్గయ్యపేట కు సిఐ గా పోలాకి వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వర్లు గతంలో విజయవాడ 2 టౌన్, 1 టౌన్ కమిషనర్ పేశాన్యా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గయ్యపేటపై అవగాహన ఉందని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని చెప్పారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనని సంప్రదించవచ్చని అన్నారు.

## మలేరియా కేసులు నమోదు లేకుండా చూడాలి

**విశాఖపట్నం జోనల్ మలేరియా అధికారిణి డా. వి శాంతి ప్రభ**

**పాడేరు అక్టోబర్ 26 సూర్య న్యూస్:** మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశాఖపట్నం జోనల్ మలేరియా అధికారిణి డా. వి శాంతి ప్రభ శనివారం ఆకస్మికంగా



సందర్శించారు.ఐటీడీఏ పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసులపై ఆరాతీశారు. వారికి అందించిన చికిత్సలగూర్చి అడిగి తెలుసు కున్నారు. అందుబాటులో ఉన్న మలేరియా మందులను పరిశీలించారు. గ్రామాలలో నమోదైన మలేరియా కేసుల గూర్చి, మలేరియా,డెంగ్యూ వ్యాధి అదుపులో తీసుకున్న చర్యలపై .జిల్లా మలేరియా అధికారి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికల) కందమామిడి స్కూల్ ను సందర్శించారు.ఐటీడీఏ ఆ పాఠశాలలో నమోదైన మలేరియా కేసులను పరిశీలించడం జరిగింది. సిక్ రూమ్ ను తనిఖీ చేశారు. జ్వర లక్షణాలు గల విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో గుర్తించి వైద్య పరీక్షలు జరిపి మందులను అందించాలని సూచించారు. దోమతెరల వినియోగంపై,అవగాహన కలిపించారు. మాస్ రక్త పూతలు సేకరించి ల్యాబ్ పంపించి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, పిహెచ్ సి వైద్యాధికారికి ఆదేశించడంతో సిబ్బంది 4 టీమ్స్ గా ఏర్పడి స్కూల్ లో గల 310 మంది విద్యార్థినులకు మాస్ రక్త పూతలు సేకరించి మలేరియా నిర్ధారణ కొరకు ల్యాబ్ కుపంపించారు.ఈ కార్యక్రమంలో మినుములూరు పి హెచ్ సి వైద్యాధికారిణి డా. సాయి శ్రీ ,అసిస్టెంట్ మలేరియా అధికారి శేషయ్య, కన్సల్టెంట్ శ్రీనివార్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి. సింహాద్రి, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, పి.హెచ్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గాదేవరకొండ ఉమాశంకర్

**గోరంట్ల అక్టోబర్ 26 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా గోరంట్ల పట్టణానికి చెందిన దేవరకొండ ఉమాశంకర్ ని సత్యసాయి జిల్లా కలెక్టర్ టి ఎస్.చేతన్ ఎంపిక చేసినట్లు అతను తెలిపారు, ఈ సందర్భంగా దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ సత్యసాయి జిల్లా %డ%రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం దేవర కొండ ఉమాశంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన కలెక్టర్ కి మరొక్క సారి ధన్యవాదములు ఎస్టి ఎస్సి సమస్యల పైన నిరంతరం కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు, అంతేకాకుండా ఏపీ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ ఎరుకల జాతి సమస్యలు దళిత గిరిజన సమస్యల మీద అనేక



ఉద్యమాలు చేసి జాతి అభివృద్ధి కోసం జాతి ఐకమత్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలు జాతి ప్రజలను చైతన్యవంతులు చేస్తూ ముందు వరుసలో ఉండే వాని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల పైన దళిత గిరిజన భూ సమస్యల పైన దళిత గిరిజన ఉద్యోగ రిజర్వేషన్లను ప్రమోషన్ల లోను దళిత గిరిజన విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్లో సీట్లు పెంపు కోసం పనిచేసారు, అదేవిధంగా రాష్ట్రంలో ఏకలవ్య విగ్రహాలు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాట్లు నా వంతు అనేక విరాళాలు కూడా ఇచ్చారు, బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చకూడదని అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ,మరియు అంబేద్కర్ జయంతిమరియు ఏకలవ్య జయంతి జగజీవన్ రామ్ జయంతి మరియు అల్లూరి సీతారామరాజు జయంతి ప్రపంచ ఆదివాసి దినోత్సవం అనేక ఎస్సీ ఎస్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది ఇదేవిధంగా ఎస్సీ ఎస్టీ సమస్యల మీద పోరాటం చేసే దానికి మంచి సదవకాశాన్ని నాకు కల్పించిన జిల్లా కలెక్టర్ కి మరియు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారికి ఎస్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి సభ్యత్వ భీమా కార్యకర్తలకు ధీమా

**టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వింజమూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో



భాగంగా వింజమూరు, కలిగిరి మండలాలలో ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా వింజమూరు మండలం వెలమ బజార్, కలిగిరి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో సభ్యత్వము రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ, టిడిపి సభ్యత్వ నమోదు అనేది ఒక బృహత్తర కార్యమని, ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వాములు కావాలని కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులను, 5లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంగా ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించాలని అన్ని మండలాల నాయకులను, కార్యకర్తలను కోరారు.

## మలసముద్రం పంచాయతీలో
# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గోరంట్ల అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండలంలోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు మల సముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు నిర్వహించాలని కోరారు.

## ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యూయలరీ
# మెగా షోరూమ్ ప్రారంభం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** విజయవాడలో శేషసాయి కళ్యాణ మండపం1వ ఫ్లోర్ ఓల్డ్ యం బిల్డింగ్ బందరు రోడ్డులో ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యూయలరీ



మెగా షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైలవరం శాసన భ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కూడా శాసన సభ్యులు పాల్గొన్నారు.ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ యజమానులు శ్రీరాం సీతారాంమూర్తి శ్రీరాం జయరాముడుఆహ్వానం మేరకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు.మెగా షో రూమ్ యాజమాన్యంతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం లో కుక్కల స్వైర విహారం..!

**సమస్యలపై స్పందించని మున్సిపల్ సిబ్బంది**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.ప్రతి వీధిలోను10 నుంచి 15వీధి కుక్కలు గుంపులుగా



ఏర్పడి పాదాచార్లు ద్విచక్ర వాహన దారులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. మరియు కొంతమంది పెంపుడు కుక్కలను కూడా రోడ్లపై విచ్చలవిడిగా వదలడం వల్ల కుక్కలు దాడులకు తెగబడుతున్నాయి. అధికారులు స్పందించి కుక్కలను నివారించే చర్యలు చేపట్టాలని పెంపుడు కుక్కలకు వాక్సినేషన్ వేయించేలా ఆదేశాలు ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.సమస్యలపై స్పందించని మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు వార్డులలో వీధిలైట్లు వెలగడం లేదని వీధిలైట్లు సరిచేయాలని అధికారులకు ఫోన్ చేసినప్పటికీ నెలల తరబడి వీధిలైట్లు రిపేరు చేయడం లేదని పట్టణంలో వీధిలైట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని పలు వార్డులలో మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు పగిలి త్రాగునీరు మురుకులుగా, దుర్వాసన వస్తున్నాయని పనిచేయని సిబ్బందిపై చర్యలు తీసుకొని పట్టణంలో సమస్యలు తీర్చాలని పట్టణవాసులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ధార్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి.**

**ఆళ్ళగడ్డ అక్టోబర్ 26సూర్య న్యూస్** ధార్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఎస్సీ కాలనీలోని శ్రీ రామాలయం నందు ముగిశాయి. మూడు రోజులపాటు







శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, ప్రతి రోజు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన, శనివారం భజన మరియు హరికథా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లాల రఘునాథ శర్మ, అర్చకులు పుల్లయ్య శర్మ, సర్పంచ్ నాగేంద్ర, ఎం.పి.టీ.సి. సభ్యులు ధర్మ ప్రచార మండలి సభ్యులు కశెట్టి నాగేశ్వరరావు, టి.వి.వీరాంజనేయ రావు, కశెట్టి నాగిరెడ్డి, రాటాల శ్రీనివాసులు, బద్రివరసయ్య గారి పామలేటి, రాటాల లక్ష్మీ నారాయణ, పాపగారి నరసింహారావు, భద్రి నరసింహుడు, తెలుగు లింగమయ్య, శీలం హరినాథ రెడ్డి, శీలం రామేశ్వర రెడ్డి, గొల్ల శ్రీరాములు, కల్లూరి తిరిపేలు, గుండా నరసింహయ్య , తోటంశెట్టి సుబ్రహ్మణ్యంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ సేవలు అనితర సాధ్యం

## విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ అక్టోబర్ 26 సూర్య న్యూస్** ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ సేవలు అనితర సాధ్యమని, ఆయన సేవలు స్వచ్ఛంద సంస్థలు ఆదర్శనీయమని తీసుకోవాలని విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. వైద్య వృత్తిలో 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ శనివారం బుడమేరు వారియర్స్ పేరుతో అన్ని రకాలుగా వరద బాధితులకు సేవలు అందించిన 580 మందికి సత్కారం, ప్రశంసపత్రాలు అందించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కలరా ఆసుపత్రి సమీపంలోని ఎస్ వి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా వార్తా ప్రభ దినపత్రిక సంపాదకులు, ఏ పి ఎమ్ పీఎ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అద్దూరి శ్రీరామ్,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్ బేగ్,నగర సీపీఐ కార్యదర్శి జీ.కోటేశ్వరరావు,వైసీపీ





నాయకులుపోతిన మహేష్,జనసేన నాయకులు బాడిత శంకర్, పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుతవిజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మెడికల్ %డ% హెల్త్ ఆఫీసర్ సురేష్ బాబు , బాబు శ్రీనివాసన్ ,టూటౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ, కొండలరావు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు .చిన్నారుల సంప్రదాయం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమరావతి జే.ఎ.సి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,రైల్వే సివిల్ డిఫెన్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ బృందం, ప్రముఖ లేడీ యాంకర్ చంద్రిక, పొలిటికల్ యాంకర్ కత్తెర ప్రదీప్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో 82 స్వచ్ఛంద సేవా సంస్థలు, 580 మంది సేవా తత్పరులు, 15 మంది హైకోర్టు అడ్వాకేట్స్, ప్రజావైద్యశాల సిబ్బంది, ఆంధ్రనాట్యం రాయన శ్రీనివాస్ బృందం, కూచిపూడి కుమారి అపర్ణ , డీ.టీ.ఎస్ ఆనంద్,కన్యూమార్ ప్రొటెక్షన్ టీం ప్రెసిడెంట్ రూప్ నాధ్ మరియు వారి టీం తదితరులు అందరినీ సత్కరించారు. గతంలో కరోనా మహమ్మారి విజృంభించినప్పుడు కూడా ప్రాణాలు ఫణంగా పెట్టి కరోనా ఫ్రంట్ వారియర్స్ ని గుర్తించి సత్కరించిన సందర్భం గుర్తు చేసుకొని వక్తలు అందరూ డాక్టర్ శ్రవణ కుమార్ కి ప్రశంసించారు.

## జర్నలిస్టులకు వెంటనే
# ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ డిమాండ్**

**విజయవాడ అక్టోబర్ 26 సూర్య న్యూస్** ప్రతినిత్యం ప్రజలకు– ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ హితంకోసం పని చేసే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు



ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో కదలిక లేకపోవడం బాధాకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికా రంగంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం రేయింబగళ్ళు చేస్తున్న కృషికి కనీస గుర్తింపుగా వారికి ఇళ్ల స్థలాలను కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ కనీస బాధ్యత అని ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా వెంటనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే
# గ్రామసభలు:సబ్ కలెక్టర్ మౌర్య

**నందవరం అక్టోబర్ 26 సూర్య న్యూస్** సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు.




నందవరం మండలం ధర్మాపురం గ్రామంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతుల స్వీకరణ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతులు రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ గ్రామ సభకు గ్రామంలోని రైతులు హాజరై రీసర్వేకి సంబంధించిన పలు సమస్యలను అర్జీ రూపంలో తహశీల్దారుకు అందజేశారు. ప్రధానంగా విస్తీర్ణంలో తేడాలు , భూమి యాజమాన్య హక్కులు నమోదు కాకపోవడం,జాయింట్ పట్టాలు తదితర అంశాలపై ఎక్కువ అర్జీలు రావడం జరిగింది అన్నారు. ఈ సమస్యలన్నిటిని త్వరలో పరిష్కరించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఉప తహశీల్దారు మహేష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ శ్రీనివాసరాజు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బిక్షకుని ఆదరించిన సింహాద్రి భవాని

**బోగోలు అక్టోబర్ 26 సూర్య న్యూస్** మతిస్థిమితం లేక ఒంటిమీద బట్టలు లేకుండా బాష తెలియక రోడ్డుమీద తిరుగుతున్న 45 సం గలవ్యక్తిని గమనించిన భవాని





ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛందసేవా సంస్థ డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు భవానిలు హక్కున చేర్చుకొని బట్టలు ఇచ్చి భోజనం పెట్టి ఆదరించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ బిక్షకులకు డబ్బులిచ్చి వారిని చెడు అలవాట్లకు బానిసలు కానివ్వకుండా కడుపునిండా భోజనం బట్టలు ఇచ్చి ఆదుకోవాలన తెలియజేస్తూ మతిస్థిమితం లేని ఇతనికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచివ్యక్తిగా తయారు చేసి తన వివరాలు కనుక్కొని తన వారితో కలుపుతామన్నారు. అలాగే ఇలాంటి మతిస్థిమితం లేని వంటరి అనాథ మహిళలు కానీ పురుషులు కానీ ఎవరికైనా కనిపించిన యెడల ముంగమూరు ఆదరణ కేంద్రంలో తెలుపగలరని ఆయన కోరారు. వారిని హక్కును చేర్చుకొని అన్ని విధాలుగా వాళ్లకి సేవలు అందిస్తామని ఆయన చెప్పారు.

## అకాల వర్షాలతో పంట నేలకొరిగిన
# రైతులను ఆదుకోవాలి

**వ్యవసాయ శాఖ కమిషనరేట్ లో విజయ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** : మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఆకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరిపంట నేలకొరగడంతో




ఆరుగాలం శ్రమించిన రైతు కన్నీరు పెట్టుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వ్యవసాయ శాఖ కమిషనరేట్లో ఉప సంచాలకులు విజయ్ కుమార్ ని కలిసి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూపాయలు 30,000 ఇవ్వాలని,వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసుకున్న రైతులకు ఈ అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన వారి వివరాలు సేకరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో సా మిల్లు దందా..!

- ఇష్టానుసారంగా ఫర్నిచర్ తయారీ..!
- నెలవారి మామూళ్ళు తీసుకుంటున్న అటవీ శాఖ
- సెకండ్ క్వాలిటీ సరుకు అంట కడుతున్న వైనం
- మోసపోతున్న వినియోగదారులు
- గూడ్స్ సర్వీస్ టాక్స్ లేకుండా అమ్మకాలు

**మణుగూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్:** ఏజెన్సీ లోని మణుగూరు మండలంలో సా మిల్లు దందా రోజురోజుకు మితిమీరి పోతుంది. ఇష్టానుసారంగా ఫర్నీచర్ తయారు చేసి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంత వాసులు కలప వస్తువులు కొనేందుకు జంకుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఏజెన్సీలో అక్రమ వ్యాపారాలు చేస్తున్న కొందరు సా మిల్లు నిర్వాహకులు దనార్జనే ధ్యేయంగా వ్యాపారాలు చేస్తున్నారు. గృహ వినియోగాల కోసం కలప సామాగ్రిని విక్రయించాలంటే సామాన్యులకు ఎనలేని భారం పడుతుంది. అయినా సా మిల్లు నిర్వాహకులు చెప్పిన ధరలకే హెచ్చించి కొనుగోలు చేస్తే వినియోగదారుల నుండి సెకండ్ క్వాలిటీ సరుకును అంటగడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, విజయవాడ లాంటి మహానగరాల నుండి సెకండ్ క్వాలిటీ కలపను తీసుకువచ్చి డ్యామేజ్ అయిన వాటికి, పగుళ్లు ఉన్న చోట మక్కు పెట్టి ఆకర్షణీయంగా కనబడే విధంగా చూపిస్తూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మణుగూరు ప్రాంతంలో ఇలాంటి సా మిల్లులు సుమారు 36 వరకు ఉన్నట్లు సమాచారం. వీరందరిదీ ఒకే తరహా వ్యాపారాలు చేసే విధంగా కమిటీ అధ్యక్షులు ప్రధాన పాత్ర పోషిస్తూ.. కమిషన్లు దండుకుంటున్నారు.

**అవినీతి అధికారులకు వాటా ఎంత..?..**అటవీ శాఖలో కొందరు అవినీతి అధికారులు నెలవారి మామూళ్ళు తీసుకుంటూ సా మిల్లు దందాను కంట్రోల్ చేయలేక పోతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మండలంలోని ప్రతి సా మిల్లు వ్యాపారస్తుల నుండి నెలవారి మామూళ్ళు తీసుకుంటూ వారి అక్రమ వ్యాపారానికి వత్తాసు పలుకుతున్నట్లు కొందరు స్మగ్లర్లు చెప్పకనే చెబుతున్నారు.



అటవీ అధికారుల వ్యవహారం బ్యాంబూ కర్రల నుండి జిట్రేగి, టేకు లాంటి విలువైన అటవీ సంపదను అడ్డగోలుగా దోచుకునే వారికి వత్తాసు పలుకుతూ నెలవారి మామూళ్ళు వెనకేసుకుంటున్నట్లు సమాచారం. ఫారెస్ట్ అధికారులకు నెలవారి జీతాలు ప్రభుత్వాలు ఇస్తున్నప్పటికీ అవి చాలక అక్రమ సంపాదన పై కన్నేసిన కొందరు అధికారులు అటవీ సంపదను తాకట్టుపెట్టి సా మిల్లు వ్యాపారుల నుండి అడ్డగోలుగా దోచుకుట్టున్నట్లు తెలుస్తోంది.

**గ్రావెల్ పర్మిట్లతో బొగ్గు దందా.!** ప్రతి దానికీ ఓ రేటును కట్టి సంబంధిత శాఖ సిబ్బంది నుంచి మొదలు అధికారుల వరకు బాహాటంగా వసూలు చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏజెన్సీ పరిధిలోని అటవీ ప్రాంతంలో గ్రావెల్ పేరుతో పర్మిషన్ తీసుకొని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న బొగ్గును దొడ్డిదారిన లారీల ద్వారా అ 'శాంతి' లేకుండా అశ్వాపురం మండలంలోని గొందిగూడెం ఇటుక బట్టీలకు తరలించి లక్షల్లో దండుకొని తమ ఖజానాలో వేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా సింగరేణి బొగ్గు, అటవీ కలపను ఇటుక బట్టీలకు తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకున్నారని కొందరూ చెప్పకనే చెపుతున్నారు.

అటవీశాఖలో ఓ ఉన్నతాధికారి నుంచి మొదలుకుని కిందిస్థాయి అధికారుల వరకు మామూళ్ల మత్తులో



జోగుతున్నారు. వసూళ్ల పర్వం లక్షల్లోకి చేరుకుందని భాదితులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

**గూడ్స్ సర్వీస్ టాక్స్ లేకుండా అమ్మకాలు:–** సామిల్లు నిర్వాహకులు తయారు చేసే ఫర్నిచర్ కు గూడ్స్ సర్వీసు టాక్స్ లేకుండా జీరో వ్యాపారం చేస్తున్న అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అటవీ ప్రాంతం నుండి అక్రమంగా తీసుకు వచ్చిన కలపకు ఎటువంటి బిల్లులు లేకున్నా వాటిని చూసి చూడనట్లు అధికారులు వ్యవహారిస్తున్నారు. సా మిల్లు వ్యాపారులు తయారు చేసిన ఫర్నిచర్ ను తెల్లవారుజామున ఆటోలో వినియోగదారులకు చేరవేస్తున్నారు. అంతే కాకుండా అధికారులే ఈ సమయంలో అయితే ఎవరూ చూడరని తెలియజేస్తూ దగ్గర ఉండి నిర్వాహకులకు సపోర్టు పుష్కలంగా ఇస్తున్నట్లు తెలుస్తోంది. తిలపాపం.. తలా పిడికెడు అన్న చందంగా అధికారుల తీరు సాగుతోంది. ఉన్నతాధికారులు మామూళ్లకు అలవాటు పడడంతో కిందిస్థాయి ఉద్యోగులు సైతం ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున అవినీతి జరుగుతున్నా విజిలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## గోరంట్లలో టిడిపి సభ్యత్వ
# నమోదు కార్యక్రమం

**గోరంట్ల అక్టోబర్ 26 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం కార్యాలయంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదుకార్యక్రమాన్నిప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ




అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వారికి అండగా నిలవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసుకుంటే వారికి 5 లక్షల ప్రమాద బీమా తో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తూ న్నారు,అలాగే మండలానికి ఇరువురు సూపర్వైజర్లను ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి సభ్యత నమోదు కార్యక్రమం పంపిణీ చేస్తున్నారు,. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఏస్.సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం ప్రారంభించారు, అదేవిధంగా మండలంలోని గౌని వారిపల్లీ పంచాయతీలో ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్,పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి బిరే వేణుగోపాల్ రాయల్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి,నిమ్మల శ్రీధర్, బెల్లాలచెరువు చంద్ర,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి,మాజీ కో ఆప్షన్ సభ్యులుఅజ్మతుల్లా,వార్డు సభ్యులు నాగరాజు,తిరుపాల్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి,మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం,సుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణ,అనుమోలు హరి, వృషభ దేవుడు,బాలకృష్ణ,అమర,మామిడికాయల హరి, తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి**

**మంత్రాలయం అక్టోబర్26 సూర్య న్యూస్** మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి దేశంలోని కార్యకర్తకు సభ్యత్వం తీసుకుంటే ఇన్సూరెన్స్ కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కావున ప్రతి కార్యకర్త సభ్యత్వం



నమోదు చేసుకోవాలి అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు వారు మంత్రాలయం లో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి అధ్యక్షతన జరిగిన సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రాలయం నియోజకవర్గం లో ఐ టిడిపి అధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుంది కావున మంత్రాలయం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేసుకోవాలి అని పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ చార్జి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి,యువ నాయకుడు మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప గారి నరసింహులు, గురు రాజు శేట్టి, హనుమంతు, నాగరాజు, చిన్న భీమా,గురురాజా,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ ఐక్యరాజ్య సమితి ఆవతరణ ఉత్సవాలు

**పాడేరు అక్టోబర్ 26సూర్య న్యూస్:** స్థానిక పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 80 వ ఐక్యరాజ్య సమితి అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజనీతి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ




సందర్భగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్ట బ్బాయి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రసూల్' మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆశయాలను వివరించారు. ఐరాస గొప్ప తనాన్ని పాటించాలన్నారు. అనంతరం నిర్వాహకులు మరియు రాజనీతి శాస్త్ర అధిపతి డా వి. రమేష్ బాబుమాట్లాడుతూ ఐక్యత రాజ్యసమితి స్థాపన ఆశయాలను, అది సాధించిన విజయాలను వివరించారు. భవిష్యత్తులో అందరూ ప్రతి విద్యార్థి తప్పక సమితి ఆశయాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర గారు,మత్స్యరాజు, గోవిందరాజు, అచ్చుత్, కోటేశ్వర రావు ,సౌజన్య, శంకర రావు, గౌరి శంకర్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోమందేపల్లి లో దొంగల హల్ చల్

**ఒకే రోజు రెండు చోట్ల దొంగతనం...రోజు రోజుకి చిలరేగిపోతున్న దొంగలు..భయాందోళనలకు గురవుతున్న గ్రామస్తులు**

**సోమందేపల్లి అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండల కేంద్రంలో రోజురోజుకి దొంగలు చెలరేగిపోతున్నారు. భయాందోళనలో



గ్రామస్తులు, శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వేణుగోపాల్ మొబైల్ షాప్ షట్టర్ ను రాడ్లతో షట్టర్లు లాక్ తీసి వివో వి 20,ఎస్ఇ మొబైల్ హానర్ 9,లైట్ మొబైల్, శ్యామ్సాంగ్ యస్ 9o మొబైల్,శ్యామ్సాంగ్ జగనన్న ట్యాబ్ లు 5, శ్యామ్సాంగ్, ఏ 51 మొబైల్ 2,ఎం ఐ 8ఏ మొబైల్ 2,వివో వై 21ఏ మొబైల్ 1,పోకో ఏక్స్ 3 మొబైల్ 1,రియల్ మీ సి 20 మొబైల్స్,ఎం ఐ నోట్ 9 పీటీఓ మ్యాక్స్ మొబైల్ 1,రియల్ మీ 8,4జి మొబైల్ 1,శ్యాంమ్ సాంగ్ ఎం 21 మొబైల్,ఎల్ జి



డబ్ల్యు 10,ఆల్ఫా మొబైల్ శ్యాసాంగ్ జె 8 మొబైల్,వివో వై 95 మొబైల్, ఎం ఐ నోట్ 7 మొబైల్, హెూనార్ 9 లైట్ మొబైల్, వివో వి 20యస్ ఇ మొబైల్, సుమారు 3 లక్షలకు పైగా ఫోన్లు,చార్జర్లు,దుండగులు ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని వేణుగోపాల్ రాయల్ తెలిపారు. చౌడేశ్వరి( నక్కలగుట్ట) కాలనీ లో నాగుల కట్ట వద్దగల ఇంటి బీగాలు పగలగొట్టి బీరువాలోని కొంత నగదు, మూడు జతలు వెండి పట్టీలు,చోరీ జరిగినట్లు సమాచారం. ఈ విధంగా దొంగలు




ఇష్టానుసారంగా దుండగులు దొంగతనాలు చేస్తుంటే పట్టించుకునే నాథులే లేరని గ్రామస్తులు వాపోతున్నారు. పోలీసులు రాత్రిపూట పెట్రోలింగ్ జరిపితే దొంగతనాలను నివారించవచ్చని,ఇప్పటికైనా పోలీసులు తగు చర్యలు తీసుకొని దొంగతనాలు జరగకుండా అరికట్టాలని గ్రామస్తులు వాపోతున్నారు.

సూర్య
ఆదివారం 27 అక్టోబర్, 2024

కార్తీకమాసం సందర్బంగా

# కావలి డిపో నుండి ప్రత్యేక బస్సులు

**కావలి అక్టోబర్ 26 సూర్య న్యూస్** కార్తీకమాసం సందర్భంగా కావలి నుండి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో



మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు, భక్తులు కోరిన విధంగా శ్రీశైలం, అరుణాచలం మరియు పంచారామ క్షేత్రాలైన అమరా వతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం లకు ప్రత్యేక బస్సులను నడుపుతామని అయన అన్నారు.సదరు శైవ క్షేత్రాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) లేదా ట్రాఫిక్ సూపరింటెండెంట్ లను 9966009395, 9493913989 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. పై సర్వీస్ లకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుందని, కావున కావలి మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాల సందర్శించుకోవాలని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు.

తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే పులివర్తి నాని

**ఘన స్వాగతం పలికిన టిడిపి తెలుగు తమ్ముళ్లు**

**పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు**

**ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 26సూర్య న్యూస్** యర్రావారి పాలెం మండలం, తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై





చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ అధికారులు , పూలమాలతో సత్కరించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరు మీద, పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు మీద అర్చన చేయించారు. ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆలయ అధికారులు దీవించారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం అర్చకులు, అధికారులు, మండల నాయకులతో కలసి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు చేసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ చల్లడం ట్యాంకులు శుభ్రం చేయడం తాగడానికి మంచినీరు వంటి సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరంఅనంతరం ఆలయ సమీపంలో ఉన్న కోనేరు పునర్నిర్మాణానికి నిధులను అంచనా వేయించారు. తొందరలో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ. అర్చకులు అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా

# యాడికి లో రక్తదాన శిబిరం ఏర్పాటు

**యాడికి అక్టోబర్ 25 సూర్య న్యూస్** పోలీస్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా 28వ తేదీ సోమవారం యాడికి మండల



కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద యాడికి యుపిఎస్ సిఐ ఎం ఈరన్న మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు సేవా బ్లడ్ సెంటర్ తాడిపత్రి వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ రక్తదాన శిబిరంలో 18 నుంచి 60 ఏళ్ల వయసు ఆరోగ్యవంతులు యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు మరియు ఆక్సిడెంట్ మరియు క్యాన్సర్ పేషెంట్లకు రక్తహీనతతో బాధపడుతున్న పేషెంట్లకు అందించడం జరుగుతుంది. తాడిపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న తలసీమియా పిల్లలు ఎవరైనా ఉంటే సేవ బ్లడ్ సెంటర్ నందు తలసేమియా మరియు సికిల్ ఎనీమియా పిల్లలకు ఉచితంగా రక్తం అందించడం జరుగుతుంది. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనదలచిన వారు 9177615997, 9912099782, 8686808333, 8885888762 ఈ నెంబర్లకు సాంప్రదించండి.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా

# రక్తదాన శిబిరం ప్రారంభం

**డిఎస్పి రాజశేఖర్ రాజు,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ**





**మిర్యాలగూడటౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాల్లో భాగం గా మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసు వారి ఆధ్వర్యంలో ఎంవీర్ కన్వె న్షన్, తడకమళ్ల ఎక్స్ రోడ్, నందు రక్తదాన శిబిరాన్ని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు. ఇట్టి రక్త దాన శిబిరంలో పోలీ సులు, ఔత్సాహికులు పాల్గొని మొత్తం (106) యూనిట్స్ రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**ప్రతి ఏడాది 15శాతం వృద్ధి రేటు:జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబర్ 26 సూర్య న్యూస్:** క్షేత్ర స్థాయిలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రాజెక్ట్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా అభివృద్ధిలో ఐటిడిఎలు భాగస్వాములు కావాలని సూచించారు. ఇక నుండి ప్రతి నెలా నాల్గవ శనివారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రానున్న ఐదేళ్ళలో ప్రతి ఏడాది 15శాతం వృద్ధి రేటు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ శాఖలో లక్ష్యాలను మండల, ఐటిడిఎ స్థాయిలో నిర్ణయించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వృద్ధి సాధించడానికి విస్తీర్ణత పెంచడం, ఉత్పత్తి పెరిగే చర్యలు తీసుకోవడం, అధిక దిగుబడి వంగడాలు వినియోగం తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. పిఎం కిసాన్ ఆదార్ సీడింగ్ పూర్తీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఉద్యాన శాఖ చేపట్టిన పసుపు, జీడి, పైనాపిల్, కాఫీ, మిరియాలు, పంటల అభివృద్ధికి చర్యలు తీసుకోవటంతో పాటు ఆయిల్ పాం సాగును పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన పనులలో ప్రస్తుతం వస్తున్న రూ.261ల సగటును 290 వరకు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జాబ్ కార్డులు లేనివారికి జాబ్ కార్డులు మంజూరు చేయడం, వంద రోజుల పని దినాలను అత్యదిక మందికి కేటాయించడం ద్వారా వృద్ధి రేటు సాది0చాలన్నారు. సోషల్ ఆడిట్ లో గుర్తించిన రికవరీలు చేయాలని, లేదా అందుకు పాల్పడిన వారిని గుర్తించి ఆర్ ఆర్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య






ఆరోగ్య శాఖకు సంబంధించి సికిల్ సెల్ అనీమియా గుర్తింపుకు అవసరమైన కిట్లను తెప్పించాలని మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మాతా శిశు మరణాలు తగ్గేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు అవసరమైన శిక్షణలు అందజేయాలన్నారు. నాటు మందుల వినియోగం, నాటు వైద్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా శాఖ సంబంధించి ఉపాధ్యాయులు హాజరు తప్పనిసరిగా వేయాలని, వారి ప్రాంతంలో సిగ్నల్ లేకపోతే సిగ్నల్ ఉన్న ప్రాంతాన్ని వారి లొకేషన్ గా మార్చి హాజరు వేయాలని సూచించారు. విద్యార్థుల హాజరును ఆకస్మిక తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాజరు లో ఎటువంటి అవకతవకలు సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో హాజరును కూడా పర్యవేక్షించాలన్నారు. చాల అంగన్వాడీ కేంద్రాలలో విద్యావంతులు లేక అప్పట్లో నిరక్షరాస్యులను వేయడం జరిగిందని, దానిపై ప్రభుత్వానికి నివేదించి తగు చర్యలు తీసుకోవాలని, నిరక్ష్యరాస్యులకోసం ప్రవేశ పెట్టిన ఉల్లాసిని అనే నూతన కార్యక్రమం కింద నిరక్షరాస్య అంగన్వాడి వర్కర్లకు చదవటం రాయటం నేర్పించాలన్నారు. అదేవిధంగా తక్కువ బరువు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక రిజిస్టర్ ప్రారంభించి ఆయా విద్యార్థుల ప్రొఫైల్ తయారు చేయాలని, వారి ఆశలు, ఆశయాలు నమోదు చేయాలని సూచించారు. మార్గదర్శి కార్యక్రమం కింద కెరీర్ గైడెన్స్ అందించాలని, రానున్న ఫిబ్రవరి నెలలో కెరీర్ ఫెయిర్ నిర్వహించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, గిరిజన, ఆర్ అండ్ బి, పి ఐ యు శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన బర్త్ వెయిటింగ్ హాల్సు, మల్టీ పర్పస్ భవనాలు, జన్ మన్ పథకంలో మంజూరు చేసిన పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, పాడేరు రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, డిఆర్ఓ బి. పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల పిడిఎఫ్

# ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి


**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ మండలంలోని షేర్ మహ్మద్ పేట జగ్గయ్యపేట పట్టణంలో వివిధ విద్యాసంస్థలు ప్రభుత్వ



కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ శనివారం దరఖాస్తు ఫారాలను అర్హులైన పట్టభద్రులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక జగ్గయ్యపేట పట్టణంలో వివిధ ప్రవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాల్లో కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. టీచర్స్ కో-ఆపరేటివ్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు జరుగుతుందని ఓటరుగా నమోదు చేసుకునుటకు 2021 నాటికి గ్రాడ్యుయేషన్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారు అర్హులని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ ఓటరు నమోదు కేంద్రం నందు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ లలో సేవలు అందుబాటులో కలవని, అప్లికేషన్లు కావలసినవారు మరియు ఆన్లైన్లో అప్లై చేయ దలచుకున్న వారు స్థానిక టీచర్ కో-ఆపరేటివ్ కార్యాలయము నందు సంప్రదించలని కోరారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేయబోయే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. శాసనమండలిలో కార్మికుల హక్కులు ప్రజా సమస్యల నిరుద్యోగ సమస్యలుపై నిత్యం పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీలనీ అన్నారు. మరియు వారు బలపరిచే అభ్యర్థులను గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ ప్రణయ్ తేజ సిఐటియు మండల కార్యదర్శి ఫేక్ గౌస్ మియ మండల నాయకులు కోట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** స్థానిక టిడిపి బీసీ నాయకులు, కృష్ణలయ



కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు స్వీటు కేసరి. వైట్ రైస్. ఆకుకూర పప్పు. పెరుగన్నం. పల్లీల చట్నీ. అరటి పండ్లు. దాదాపు 1000 మందికి మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు అందజేశారు.

# జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాలకు అనుమతి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 26 సూర్య న్యూస్** జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ లకు జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ (%ూజ ు ూచీణు ాూష్%)



ఆమోదం తెలపడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో PC&PNDT కి సంబంధించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జిల్లాలో %ూజ ు ూచీణు% యాక్ట్ అమలు పై వైద్యాధికారులతో చర్చించి తగు సూచనలు ఇచ్చారు.. గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఆడపిల్లల సంరక్షణ కొరకు జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ వైద్యశాఖ అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా స్థాయి సలహా కమిటీ తనిఖీ చేసి సిఫారసు చేసిన 3 కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లకు, 9 రెన్యువల్ లకు,6 సవరణలకి సంబంధించిన దరఖాస్తులను కమిటి ఆమోదించడమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, నోడల్ ఆఫీసర్ డా.నాగప్రసాద్ బాబు, %చీ+ూ% ప్రతినిధి డా.బాలమద్దయ్య, ఎస్ఐ ప్రేమ, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 26సూర్య న్యూస్** జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1,515 ఎకరాల భూముల్లో అటవీ భూములు



కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంత మేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పవన్ ఆదేశాల నేపథ్యంలో, నేడు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాఖ అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్ కు సమర్పించనున్నారు.

# ఘనంగా బయ్యారం మండల సిపిఎం 9వ మహాసభలు

**పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీను**

**మహబూబాబాద్ అక్టోబర్ 26 సూర్య న్యూస్:** ప్రజల సొమ్మును దేశ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బొందలపాటి ప్రసాద్ రావు నగర్ లో సీతారాం ఏచూరి ప్రాంగణం నందు ఎన్.చంటి, విజయ, వెంకన్న అధ్యక్ష వర్గంగా తొమ్మిదవ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టలు కొడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజురోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల





ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ..హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు ,ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా ప్రాంగణంలో పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, కుంట ఉపేందర్, కందునూరి శ్రీను, గార్ల మండల కార్యదర్శి సత్యవతి ,మండల కార్యదర్శి నంబూరు మధు మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు ,శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## యాదవులకు తెలుగుదేశం పార్టీలో
# సముచిత స్థానం కల్పించాలి

**రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా టీడీపీ సభ్యత్వం తీసుకున్న ఆలూరు నాయకులు**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్:** జిల్లాలోని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని టీడీపీ రాష్ట్ర



అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్ ను ఆలూరు టీడీపీ నాయకులు మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, మండల కన్వీనర్ అశోక్ యాదవ్, ఆస్పరి తెలుగుయువత అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, ఉపేంద్ర, చంద్రలు కోరారు. శనివారం రాష్ట్ర రాజధాని అమరావతి లో టీడీపీ కార్యాలయంలో వారు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చేతుల మీదుగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తామని సభ్యత్వం నమోదుపై దృష్టి సారిస్తామని అన్నారు.అలాగే నియోజకవర్గంలో ఉండే పలు సమస్యలపై వారితో చర్చించారు.ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన నియోజకవర్గం అని నిధులు అధికంగా ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. మండలంలో బిసి కమ్యూనిటీ హాల్ లు నిర్మించాలని కోరారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**కార్యకర్తలతో దగ్గరుండి స్వయంగా సభ్యత్వ నమోదు చేయించిన ఎమ్మెల్యే**

**లక్ష రూపాయలు కట్టి శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని**

**100 రూపాయలతో సభ్యత్వం 5 లక్షల రూపాయల ప్రమాద బీమా**

**చిన్న గొట్టిగల్లు అక్టోబర్ 26 సూర్య న్యూస్** టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నమోదు చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి






నాని పార్టీ నాయకులకు కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఎర్ర వారి పాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానులతో సమా వేశమై తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదును అంగరంగ వైభ వంగా నిర్వహించారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా పెద్దాయన ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొదటిసారిగా లక్ష రూపాయలు చెల్లించి టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యర్రావారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీకి చేరుకున్న ఎమ్మెల్యేకి శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. మహిళలు మంగళ హారతులతో, యువకులు గుమ్మడికాయతో దిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానం పలికారు.టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు అంతేకాకుండా పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తకి తెలియజేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు . అంతేకాకుండా నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు

## చిన్నారులను ఆశీర్వదించిన
# మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడటౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గంలో మాడుగులపల్లి మండలంలో పాములపాడు గ్రామానికి చెందిన వేముల సందీప్, అనిత



దంపతుల కుమార్తెలు సిరి, లావణ్య నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమాన్ని లక్ష్మీ దేవిగూడం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు. భాస్కర్ రావు వెంట మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, వేములపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోకల రాజు,యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి,చిర్ర మల్లయ్య యాదవ్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్,సైదులు,మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో చిప్పగిరి పోలీసు స్టేషన్ లో
# రెండు రోజుల విద్యార్థులకు ఓపెన్ హౌస్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ కళాశాల





విద్యార్థినీ,విద్యార్థులకు రెండు రోజులపాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ఐ సతీష్ కుమార్ పోలీస్ వ్యవస్థ పనితీరు పోలీసు దయానందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు మరియు పరికరాలు వాటి గురించి వివరించారు. పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించగలుగుతున్నామన్నారు. ప్రజలకు నిత్యం సేవలందిస్తూ శాంతిభద్రత పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడే ఒకే ఒక్క శాఖ పోలీస్ శాఖ అని అన్నారు. దేశ సరిహద్దుల్లో సహారా కాస్తు ఉగ్రవాదుల నుండి విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అటువంటి వారి త్యాగాలకు గుర్తుగా పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుతున్నామన్నారు. విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ వ్యవస్థ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లో ఖాదర్ బాషా, మహబూబ్ బాషా,సుబ్రహ్మణ్యం, కానిస్టేబుల్ లు భాస్కర్,యశ్వంత్,కుమార్, ఉపాధ్యాయుడు రంగనాయకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు
# గౌరవ వేతనం పెంచాలి

**తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన సిఐటియు నాయకులు**

**పెనుకొండ అక్టోబర్ 26 సూర్య న్యూస్** మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం పెంచాలని పెనుకొండ తాసిల్దార్ శ్రీధర్ కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలు నుండి మధ్యాహ్నం భోజనం పథకం లో రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది కార్మికుల పనిచేస్తున్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న వారు అట్టడుగు వర్గాలు చెందినవారు రేక్కాడితే గాని డొక్కా ఆడదని కుటుంబాలలో ఉన్న మహిళలు రోజుకు దాదాపు 7 గంటల నుండి 8 గంటల పాటు పనిచేస్తున్నారు. వీరికి 3,000 వేలరూపాయలు తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారు వేతనాలు పెంచాలని, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతున్నాయి ప్రైమరీ విద్యార్థులకు 5.88 పైసలు, అప్పర్ ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులకు 8.57 పైసలతో నాణ్యమైనటువంటి పౌష్టికాహారం భోజనం పెట్టడం ఎలా సాధ్యం అవుతుందని ప్రభుత్వం ఆలోచించాలి రకరకాల మెనూలతో కార్మికుల పైన ఆర్థిక భారం పడుతుంది కార్మికుల మీద అధిక బారాలు అరికట్టేందుకు ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి





భోజన పథకంలో నూతన మెనూ మెనూ చార్జీలో ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్క విద్యార్థికి 20 రూపాయలు మెనూ చార్జీలు పెంచిన తర్వాత నూతన మెనూ అమలు చేయాలి 100 మంది విద్యార్థులకు ఇద్దరు వర్కర్లు ఉండడం వలన వర్లపైన పని భారం ఎక్కువవుతుంది వర్కర్ల సంఖ్య పెంచాలి 9 ,10 తరగతుల విద్యార్థులకు వండి పెట్టి వర్కర్లకు వేతనాలు ఇవ్వాలి ప్రతి నెల 5వ తేదీ లోపల వేతనాలు ,బిల్లులు ఇవ్వాలని ,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వ చేయాలని ,12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురైనటువంటి వారికి నష్టపరిహారం చెల్లించాలని స్కూలులో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలని ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని ,మౌలిక సదుపాయాలు అయినా మంచినీరు, వంట షెడ్డు గ్యాస్ స్టవ్ ప్రభుత్వం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, రెండు నెలలకు ఒకసారి వర్కర్లతో ఎంఈఓ లకు సమావేశాలుపెట్టాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నాము, సిఐటియు మండల కన్వీనర్ బాబావాలి, మండల సీఐటీయూ నాయకులు రాజురావు, ఆటో నాగప్ప, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన సరస్వతి హై స్కూల్ విద్యార్థులు

**పెద్దవడుగూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలోని స్థానిక సరస్వతి హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను జిల్లాస్థాయిలో జరిగినటువంటి వెయిట్ లిఫ్టింగ్ లో



రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యి , అందరినీ ఔరా అనిపించారు ఈ ఎంపిక పట్ల పాఠశాల కరెస్పాండెంట్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్లే ఇంతటి ఘన విజయాన్ని సాధించగలిగారని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడం జరిగింది.ప్రత్యేకంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లికార్జున ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే ఈ గొప్ప అవకాశాన్ని చేజిక్కించుకున్నారని విషయాన్ని తెలియజేశారు గ్రామ ప్రజానీకం చాలామంది పిల్లల విజయం పొట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## టిడిపి 2024-26 సభ్యత్వం నమోదు కార్యక్రమం

**కొవ్వూరు అక్టోబర్ 26 సూర్యన్యూస్ :** కొవ్వూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ



సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన ప్రతిఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోండి 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందని తెలిపారు.

## గ్రామాల్లో కాఫీ విత్ క్లాప్ మిత్ర ప్రోగ్రామ్

**జగ్గయ్యపేట అక్టోబర్ 26 సూర్యన్యూస్** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ శానిటేషన్ సిబ్బందితో కలసి ప్రతి శనివారం ఉదయం కాఫీ విత్ క్లాప్ మిత్ర ప్రోగ్రామ్



జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నితిన్ తెలిపారు.ఈ కార్యక్రములో ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి వారి సిబ్బంది తో కలసి గ్రామ పంచాయతీ లలో ప్రతి రోజు ఉదయాన్నే గ్రామ పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తున్న శానిటేషన్ సిబ్బందిని గౌరవిస్తూ వారితో కాఫీ త్రాగి వారిని అభినందించటం జరుగుతుంది.శనివారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో విస్తరణాధికారి పద్మావతి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి మాధవ శర్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి అమానుష

**దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి**

**పట్టణ సిఐ ని కోరిన పార్వతీపురం జర్నలిస్ట్ ఫారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు**

**పార్వతీపురం అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** పార్వతీపురం ఎన్ టీవీ జర్నలిస్ట్ శేఖర్ పై జరిగిన దాడి అమానుషమని పార్వతీపురం జర్నలిస్ట్ ఫారం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, జనరల్ సెక్రెటరీ టొర్రి రామ్మోహన్రావు, ట్రెజరర్ జనగం ఉపేంద్ర అన్నారు.



శనివారం వారు పార్వతీపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. నారాయణరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పలుకుబడితో కొంతమంది వ్యక్తులు పార్వతీపురంలో రౌడీయిజం చెలాయిస్తున్నారన్నారు. చివరికి జర్నలిస్టులపై దాడులకు తెగబడే స్థాయికి ఎదిగారు అన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టు న్యాయం చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి క్యాడర్ రాజకీయ పలుకుబడి, అధికార బలంతో భౌతిక దాడులకు దిగడం సరికాదన్నారు.ఈ విషయమై రాజకీయ పార్టీల పెద్దలు దృష్టి సారించి తమ క్యాడర్ ను అదుపులో పెట్టాలన్నారు. పార్వతీపురంలో ఎన్నడూ లేని సంస్కృతి ఇప్పుడు ఆరంభమవటం బాధాకరమన్నారు. జర్నలిస్టులపై దాడి చేయటం సరికాదన్నారు.

## ముంగుమురు ఆదరణ కేంద్రంలో
# దుప్పట్లు స్వీట్స్ పళ్ళు పంపిణీ

**బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ మోమిడీ మల్లికార్జున**

**బిట్రగుంట అక్టోబర్ 26 సూర్య న్యూస్** బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ మోమిడీ మల్లికార్జున పుట్టిన రోజు సందర్భంగా ముంగుమురు ఆదరణ కేంద్రంలో దుప్పట్లు స్వీట్స్



పళ్ళు పంపిణీ చేశారు.బి ఎం ఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లా డుతూ బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ పుట్టినరోజు సందర్భంగా ముం గమూరు తోటల దగ్గర ఉన్న ఉన్న ఆదరణ కేంద్రంలో మరియు హైవే రోడ్డు మీద ఉన్న పేద ప్రజలకు దుప్పట్లు స్వీట్స్ పంచన జరిగింది అంతే కాకుండా మల్లికార్జున కుటుంబానికి దేవుడు చల్లగా చూడాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లని జీవించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిట్రగుంట ఎస్ ఎస్ మురళీధర్ రెడ్డి టి ఐ శివరాం ఎస్ ఎస్ మీనా ఎస్టీ ఎస్టీ అధ్యక్షులు బి శ్రీనివాసులు మరియు మిత్రులు ఆవుల సురేష్ అశోక్ నాయుడు, వట్టెం రమేష్, కృష్ణ, మల్లికార్జున మిత్ర బృందం వాళ్లకి తెలిపారు.

**జిల్లా ఎస్సీ ఎస్టీ మనటరింగ్ కమిటీ మెంబర్ చేరుకూరి రంగులయ్య**

**చిలుమత్తూరు అక్టోబర్ 26 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ ( ఎస్సీ.ఎస్టీ విజిలన్స్ %ఐ% మానిటరింగ్ కమిటీ మెంబెర్ ) గా చెరుకూరి గంగులయ్య ను సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ స్ చేతన్(ఎన్జీవో)క్రింద ఎంపిక చేసి , ఆర్డర్ కాపీ కూడా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చెరురుకూరి గంగులయ్య మాట్లాడుతూ యస్ సి, ఎస్ టీ,లకు సేవచ్చేసే



ఇంత గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన కలెక్టర్ కి మరొక్క సారి ధన్యవాదములుఅని తెలిపారు,(పి ఓ ఏ 1989)సమస్యల పైన నిరంతరం కృషి చేస్తూ సమస్యలు పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.జిల్లాలో మొత్తం 7 ఏడు మందికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగినది.

# జాతీయ రహదారుల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 26 సూర్య న్యూస్** జాతీయ రహదారుల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హైవేస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల నిర్మాణాలు, భూసేకరణ తదితర అంశాలపై నేషనల్ హైవేస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ 44 కర్నూలు - కడప రోడ్డు, సఫా కాలేజీ నుండి ఆత్మకూరు రోడ్డు, సూరత్ - చెన్నై రోడ్డు, మంత్రాలయం బైపాస్ రోడ్డు, నగరి - జడ్చర్ల రోడ్ల భూ సేకరణకు సంబంధించి సంబంధిత రైతుల రికార్డులను పరిశీలించి నష్ట పరిహారాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పెండింగ్ క్లెయిమ్స్ ని త్వరగా పూర్తి చేయాలని, ఆర్బిట్రేషన్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బి. తాండ్రపాడు నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఔటర్ రింగ్ రోడ్డు







పనులను నవంబర్ 15 తేది నాటికి పూర్తయ్యేలా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వీస్ రోడ్డు కావాలని కొన్ని గ్రామాల ప్రజలు విజ్ఞాపన పత్రాలు ఇస్తున్నారని, ఈ అంశంపై ఆ గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి, అండర్ పాస్ లేదా అనుకూలమైన విధంగా రోడ్డును ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. మున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీవో సందీప్ కుమార్, నేషనల్ హైవే అధికారులు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 27 అక్టోబర్, 2024

## పశ్చిమం టిడిపికి కంచుకోట అని సభ్యత్వ నమోదులతో

# మరోసారి నిరుపించాలి

: ఎంపి కేశినేని శివనాథ్

**వెస్ట్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపి**

**విజయవాడ అక్టోబర్ 26 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్రాభివృద్ధిని చూసిన ప్రజలు టిడిపి ని మరింత బలోపేతం చేయటానికి పార్టీ సభ్యత్వాలు తీసుకునేందుకు ఎదురుచూస్తున్నారు. టిడిపి సభ్యత్వ నమోదు విషయంలో పశ్చిమం టిడిపికి కంచుకోట అని మరోసారి నిరూపించాలని తెలుగుతమ్ముళ్లకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సూచించారు. పశ్చిమ నియోజకవర్గం లోని 48వ డివిజన్ చిట్టి నగర్ సెంటర్ సమీపంలోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం వద్ద శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ తోపాటు మాజీ ఎమ్మెల్సీ బుద్ధావెంకన్న, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎంపి కేశినేని శివనాథ్ ను శాలువాతో సత్కరించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపి కేశినేనిన శివనాథ్ (చిన్ని ) ప్రారంభించారు. 48వ డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ మొదటగా తన సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోగా అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ సభ్యత్వ కార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 175 నియోజకవర్గాల్లో రికార్డ్ స్థాయిలో సభ్యత్వ నమోదు చేసేందుకు ప్రజలు ముందడుగు వేస్తున్నారన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రంలో ఒక పండగ వాతావరణంలా జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా ఏడు నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూ.100 సభ్యత్వంతో కార్యకర్తలకు ప్రమాద భీమా కింద రూ.5 లక్షలు, అలాగే కార్యకర్తల కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం చేస్తుందన్నారు. టిడిపి సభ్యత్వం కలిగి ఉండటం ప్రజలు గౌరవంగా భావిస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ పశ్చిమంలో భారీ స్థాయిలో టిడిపి సభ్యత్వ నమోదు జరిగేలా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ ,టిడిపి నాయకులు పేరాబత్తుల రాజేశ్వరి ,రాజా , పేరాబత్తుల వీరకుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు హాని కలిగించే యురేనియం

# త్రవ్వకాలను నిలిపివేయాలి


**యురేనియం త్రవ్వకాల వల్ల ప్రజా జీవనం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం:ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్**

**దేవనకొండ అక్టోబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు ప్రజలకు హాని కలిగించే యురేనియం త్రవ్వకాలను నిలిపివేయాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి, రామంజి, భాస్కర్, మధు లు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల ప్రతినిధి బృందం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం త్రవాకాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్టు కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ పరిసర గ్రామాల ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రధానంగా కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు యురేనియం త్రవ్వకాలకు అనుమతి ఇస్తే ప్రజల ప్రాణాలకు హాని కలిగించే యురేనియం ధాతువు వలన తీవ్ర ప్రాణాపాయ ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంతేకాక కప్పట్రాళ్ల, పి.కోటకొండ, చెల్లెలచెలిమెల, జిల్లేడుబుడకల తదితర రెవెన్యూ గ్రామాల రైతులకు చెందిన దాదాపు 2000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే యురేనియం ఉత్పత్తి కారణంగా ప్రవహించే వ్యర్థ పదార్థాలు సమీప కాలువల ద్వారా చెంతనే ఉన్న హంద్రీ–నీవా కాలువలో చేరి కలుషితమై కాలువల ద్వారా ప్రవహిస్తూ హంద్రీ నది అలాగే తుంగభద్ర నది, కృష్ణానదుల ద్వారా సముద్రంలో కలిసే అవకాశం ఉన్నందున త్రాగునీటికి, సాగునీటికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఏ చర్యకైనా విద్యార్థి, యువజన సంఘాలుగా వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా నిలిపివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు నరేష్, సురేంద్ర, శ్రీరాములు, రవితేజ, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిలకలూరిపేట అక్టోబర్ 26సూర్య న్యూస్** పట్టణం లోని 19 వ వార్డు లో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అనీ, వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ..ఐదు లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుంది తెలుగుదేశం పార్టీ. వాట్సప్, టెలిగ్రామ్, తెలుగుదేశం పార్టీ వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరు సొంత గానైన సభ్యత్వం తీసుకోవచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫనీ , 19 వ వార్డు కౌన్సిలర్ నాజీమ బేగం , వార్డు పార్టీ అధ్యక్షులు అబ్దుల్ బాషా ,యలగల ఏసుబాబు , పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి సదాశివరావు ,కరిముల్లా ,భీమవారపు సుబ్బారావు , %షా.వా% సుభానీ , తుపాకుల అప్పారావు , జవ్వాజి మధన్, కొండా వీరయ్య , గుర్రం నాగ పూర్ణచంద్రరావు ,బడుగు జాకోబ్ ,అజారుద్దీన్ , అమరా రమాదేవి ,%ఖ.దీ% రోడ్డు మస్తాన్ వలి , గట్టుపల్లి మణిక్యారావు ,ఒంటిపులి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి: రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**టిజివి సంస్థల తరుపున మున్సిపాలిటీకి హైపో ద్రావణం ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పిన మంత్రి**

**దోమల నివారణకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**నగరపాలక అధికారులతో రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ సమీక్ష...కార్పొరేటర్లు తెలిపిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి.. మంత్రి టి.జి భరత్**

**కర్నూలు అక్టోబర్ 26సూర్య న్యూస్** నగరంలో దోమల సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తమ టిజివి సంస్థల తరుపున హైపో ద్రావణాన్ని నగరపాలక సంస్థకు ఉచితంగా అందజేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. హైపో ద్రావణాన్ని నగరవీధుల్లో పిచికారీ చేయాలని చెప్పారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో నగర అభివృద్ధి పనులపై నగరపాలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా సచివాలయ అడ్మిన్లతో మంత్రి సమావేశమయ్యారు. సచివాలయ సిబ్బంది స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్ర స్థాయిలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఏవైనా కష్టతరమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని సూచించారు. అనంతరం అధికారులతో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ముందుగా గత నెల 30న నిర్వహించిన సమీక్షకు సంబంధించిన పనుల పురోగతిని మంత్రికి అధికారులు వివరించారు. అనంతరం తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి ఇంటికి పగటి సమయంలో నీరు అందించే లక్ష్యానికి సంబంధించి పురోగతి, చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు. పార్కు స్థలాల అన్యాక్రాంతం, రహదారుల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. బంగారుపేట వెనుక రహదారి విస్తరణ పనులు వేగం పెంచాలన్నారు. గార్గేయపురం డంప్‌యార్డు వద్ద మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ నిర్మాణ పనులపై అడిగి తెలుసుకున్న మంత్రి, వాటి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య తాత్కాలిక కార్మికుల పనితీరు, హాజరుపై మంత్రి ఆరా తీశారు. ప్రజల నుండి ఫిర్యాదులు లేకుండా పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలన్నారు. అలాగే పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అర్బన్ డెవలప్మెంట్‌పై మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అలాగే ట్రాఫిక్ రద్దీ నివారణకు రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బళ్ళారి చౌరస్తా నుండి బస్టాండ్ వద్దకు ఎస్.ఏ.పి. క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికీ సంబంధించిన అనుమతుల ప్రక్రియ ఐ.జి స్థాయిలో ఉందని, త్వరలో అన్ని పూర్తై పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల వద్ద మలుపు విస్తరణకు సంబంధించి ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలిస్తారని, దుకాణదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తామన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట వరకు రహదారి విస్తరణకు సంబంధించి స్థల బాధితులకు న్యాయం చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధులకు గైర్హాజరై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ఏ ప్రాంతానికి ఎంత నీరు సరఫరా అవుతుందనే సమాచారం ప్రస్తుతం లేదని, అందుకోసం విజయవాడ కార్పొరేషన్ చేపట్టిన విధంగా స్కాడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఆనంద్ థియేటర్ ఎదుట హంద్రీ నది తీరాన, బుధవారపేట ప్రాంతాల్లో పార్కుల నిర్మాణానికి అడుగులు వేస్తున్నామన్నారు. అన్యాక్రాంతం కాబడిన పార్కులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని, అభివృద్ధి చేస్తామన్నారు. వీధికుక్కలకు ఆపరేషన్లు చేసేందుకు అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. సమావేశంలో కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్.ఈ. రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, డిసిపి సంధ్య, సూపరింటెండెంట్ సుబ్బన్న, రామకృష్ణ, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 13 కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి

**గోపాలపురం అక్టోబర్ 26 సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు మండలంలో 13 కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ కె. నాగమహేశ్వరరావు తెలిపారు. శనివారం మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 126 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి పనుల్లో 60 శాతం కూలీలచేత, 40/ శాతం మెటీరియల్ రూపంలో చేసినట్లు తెలిపారు. పల్లె పండుగల్లో భాగంగా. ఈనెల 14వ తేదీ నుండి 20 వరకు 100% సిసి రోడ్ల నిర్మాణం, ఇతర పనులు భూమి పూజ చేశారు. ఈ పనులు సంక్రాంతి లోపల గ్రామాల అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి పనులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అవినీతి అక్రమాలు జరగకుండా పారదర్శకంగా ఉండే విధంగా సామాజిక తనిఖీల బృందం ద్వారా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో 988 పనులకు 13 కోట్ల 24 లక్షల రూపాయలతో ఉపాధి పనులు కల్పించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీ బృందం కోటి 28 లక్షల రూపాయలు 62 వేల రూపాయల అవకతవకులు జరిగినట్లు తెలిపారు. ఈ సామాజిక తనిఖీల్లో భాగంగా రికవరీరూ .2 లక్షల 56 వేల 603. చేయవలసిందిగా ఆదేశించారు. రీ ఎంక్వైరీ 58 లక్షల 21 వేలరూపాయలు చేయనున్నట్లు తెలిపారు. గంగోలు గ్రామపంచాయతీలో 40 66వేల 654 రూపాయల పనులు నిర్వహించలేదని ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక ఎంక్వయిరీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి. సత్యనారాయణ,.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి,.నందమూరి సత్యనారాయణ, ఎం సుధాకర్, వడ్లమూడి రమేష్, జేష్ట. శ్రీధర్, గ్రామ సర్పంచులు దాకే గంగారాణి, పైడి శిరీష, య %శీ% దపల్లి శేఖర్ బాబు,..ద్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి రాంప్రసాద్, అంబుడ్స్ మెన్ భాష , విజిలెన్స్ విభాగం నరేష్, ఎస్ఆర్పి తులసి నాయక్, గ్రామకార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం షాపుల పర్మినెంట్

# లైసెన్స్ మంజూరు కొరకు పరిశీలన

**జగ్గయ్యపేట అక్టోబర్26 సూర్యన్యూస్** రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానంలో,లాటరీ ద్వారా మద్య ందుకాణాలను కేటాయించారు. దీనిలో భాగంగా జగ్గయ్యపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ పరిధిలో పది షాపులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మినెంట్ లైసెన్స్ మంజూరు చేయడానికి ఎక్సైజ్ డియస్పి ఆర్ వి రామారావు దుకాణాలను శనివారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుడి,బడి,హాస్పిటల్ ప్రాంతాలకు మద్యం దుకాణాలు ఉండకూడదు. ఈ అంశాలను డీఎస్పీ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాలదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎక్సైజ్ సిఐ బి గురవయ్య పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పరామర్శ

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్26 సూర్యన్యూస్** : మిర్యాలగూడ నియోజక వర్గంలో వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన పురాణపు ఏలియా, సందనబోయిన అంజయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు రావులపెంట గ్రామానికి చేరుకున్నారు. ఏలియా, అంజయ్య కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, జెర్రిపోతుల రాములు గౌడ్, షేక్ మౌలాలి,చంద్రయ్య, వెంకటేశ్వర్లు,తరి సైదులు, వెంకన్న,జగన్,రమేష్ నారాయణ,అశోక్,మల్లయ్య, తదితరులు ఉన్నారు.



# ఎంపీ బైరెడ్డి శబరి నాయకత్వంలో టీడీపీ సభ్యత్వంకువిశేష స్పందన

**అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ ధ్యేయం...విజనరీ నేత సీఎం చంద్రబాబు:నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల టౌన్ అక్టోబర్ 26 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీకి పునాది కార్యకర్తలు అని, ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని, నంద్యాల పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించి రికార్డ్ సృష్టిద్ధామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ కార్యకర్తల సభ్యత్వ కోసం నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటిలో, నంద్యాల నియోజకవర్గం కార్యకర్తల సభ్యత్వం కోసం నంద్యాల పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హల్ లో, పాణ్యం నియోజకవర్గం కార్యకర్తల కోసం కల్లూరు మండలం రూరల్, అర్బన్ కార్యకర్తల కోసం కర్నూలు నగరంలోని కర్నూలు కన్వెక్షన్ సెంటర్ (బైరెడ్డి ఫంక్షన్ హల్ ) లో టీడీపీ సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి కంప్యూటర్, ల్యాప్ టాప్, సెల్ ఫోన్ ల ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ఎంపీ బైరెడ్డి శబరి కి కేటాయించిన రెఫరల్ కోడ్ 18504582 కు సభ్యత్వం చేయించేందుకు పోటీపడ్డారు. ఎంపీ శబరి ఏర్పాటు చేసిన టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు , దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే టీడీపీని ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చారని కొనియాడారు. విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారద్యంలో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమానంగా రాష్ట్రంలో ముందుకు తీసుకెళుతున్నారని, ఇది టీడీపీ నాయకులు, కార్యకర్తల సంఘటితంతోనే సాధ్యమౌతోందని అన్నారు. టీడీపీ సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ. 100 లు, ఏదైనా అనివార్య కారణాల వల్ల టీడీపీ సభ్యుడు మరణిస్తే మట్టి ఖర్చుల క్రింద పార్టీ వెంటనే రూ.10 వేలు, రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, పాత వారు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, కొత్త వారు టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఈ సభ్యత్వం 2024– 2026 వరకు ఉంటుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాసనాయుడు, వెంకటేశ్వర్లు, నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్, కోడూరు సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి, గణపం పుల్లారెడ్డి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, కల్లూరు శివారెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.

